


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 15-09-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 05 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం ఉండకూడదు

**యాభై శాతం బెడ్లను ఆరోగ్యశ్రీ పేషెంట్లకు ఇవ్వాలి**

**హెల్త్‌హబ్స్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలి**

**డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండాలన్నది ఆస్పత్రుల ఎంపికకు ఒక ప్రమాణం కావాలి**

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్ష**



తాడేపల్లి: హెల్త్‌హబ్స్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభై శాతం బెడ్లను ఆరోగ్యశ్రీ పేషెంట్లకు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆరోగ్య బీమా కంపెనీలు చెల్లిస్తున్న ఛార్జీలతో పోలిస్తే ఆరోగ్యశ్రీ కింద చెల్లిస్తున్న ఛార్జీలు మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఎవరెక్కువ బెడ్లను ఆరోగ్యశ్రీకి కేటాయిస్తే వారికి హెల్త్‌హబ్స్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్య శాఖపై మంగళవారం సమీక్ష చేపట్టారు. అదే విధంగా రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితులు, వ్యాక్సినేషన్, హెల్త్ హబ్స్, ఆస్పత్రుల నిర్వహణ, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లపై కూడా సీఎం అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హెల్త్‌హబ్స్ ద్వారా వచ్చే ఆస్పత్రుల బోర్డుల్లో ఒక సభ్యుడు ప్రభుత్వం నుంచి ఉంటారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇక్కడే స్థిరపడి మంచి వైద్య సేవలు అందించే ఉద్దేశం కూడా హెల్త్‌హబ్స్ ద్వారా నెరవేరుతుందన్నారు. డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండాలన్నది ఆస్పత్రుల ఎంపికకు ఒక ప్రమాణం కావాలని తెలిపారు. అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం ఇక ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. లాభాపేక్షలేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తున్న సంస్థలకూ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం చెప్పారు.

**ఆస్పత్రుల నిర్వహణపై సీఎం సమీక్ష**

వివిధ వైద్య సంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అనుసరిస్తున్న నిర్వహణా విధానాలను సీఎంకు అధికారులు వివరించారు. ఆస్పత్రుల నిర్వహణకోసం ప్రత్యేక అధికారుల నియమిస్తున్నట్లు తెలిపారు. బిల్డింగ్ సర్వీసులు, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసులు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అధికారులు నిర్వహించనున్నారు. సీహెచ్‌సీల నుంచి బోధనాసుపత్రుల వరకూ నిర్వహణ కోసం అధికారుల నియామకానికి సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఉత్తమ నిర్వహణా పద్ధతులకు అనుగుణంగా కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రులు, బోధనాసుపత్రుల నిర్మాణాలు ఉండాలని సీఎం ఆదేశించారు. అలాగే వీటి డిజైన్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఆస్పత్రుల్లో బెడ్ల నిర్వహణ, బాత్రూమ్‌ల నిర్వహణ, పరిశుభ్రత, ఆహారంలో నాణ్యత చాలా ముఖ్యమని తెలిపారు.

రిసెప్షన్ సేవలు కూడా కీలకమని అన్నారు. సరిపడా వైద్యులు, పైన పేర్కొన్న సేవలు నాణ్యతతో అందితే కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా సేవలు అందినట్లేనని పేర్కొన్నారు. అత్యుత్తమ నిర్వహణా పద్ధతులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో అమలు చేయాలని, ఎవరి

తరువాయి 2లో..

## బహ్రాయిన్ లో చిక్కుకున్న ఏపీ వలస కార్మికుల రక్షణ కొరకు తక్షణ చర్యలు చేపట్టిన విదేశీ వ్యవహారాల శాఖా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన విజయసాయి రెడ్డి

- విశాఖలో హైఎండ్ స్కిల్ యూనివర్శిటీ, తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీతో పాటు ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలో నైపుణ్యాభివృద్ధి కాలేజీ ఏర్పాటు
- కోవిడ్ వ్యాక్షినేషన్ ను ఉద్యమంలా చేపట్టిన వైద్య ఆరోగ్య సిబ్బందికి అభినందనలు, రాష్ట్రంలో 3.5 కోట్లు మైలురాయిని దాటిన వ్యాక్సిన్ డోసులు
- రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనిసెఫ్ ప్రతినిధి, ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చిన యూనిసెప్

- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : బహ్రెయిన్ దేశంలో వివిధ కర్మాగారాలలో పనిచేస్తూ అక్కడి యాజమాన్యాలతో చిత్రహింసలకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు తను కూడా వ్రాసిన లేఖలపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపుకుంటున్నానని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి పేర్కోన్నారు.ఈ మేరకు మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. బహ్రెయిన్ లోని భారతదేశ ఎంబసీ అధికారులు అక్కడి ప్రభుత్వ అధికారుల ద్వారా కర్మాగారాల యాజమాన్యాలతోనూ, పనిచేస్తున్న మన రాష్ట్రానికి చెందిన వలస కార్మికులతోనూ సంప్రదింపులు జరిపారని, అక్కడ జరుగుతున్న విషయాల్ని ఎంబసీ అధికారులు నిశితంగా

తరువాయి 4లో..

**చరిత్ర ఇచ్చిన వారసత్వ సంపదను కాపాడుకుంటూ...**

## భవిష్యత్ తరాలకు అందివ్వాలి



**రాష్ట్ర పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్**

భీమునిపట్నం : చరిత్ర ఇచ్చిన వారసత్వ సంపదను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందివ్వాల్సిన అవసరం మనపై ఉందని రాష్ట్ర పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. జీ వి ఎం సి నాలుగవ వార్డ్ తొట్ల కొండలోని బౌద్ధారా మాల నందు పునర్నిర్మాణం చేసిన మహా స్తూపాన్ని.. ఏమినిటీ సెంటర్‌ను మంత్రి మంగళ వారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 లక్షల ఖర్చుతో ఈ మహాస్తూపాన్ని పునఃనిర్మించామని 20 లక్షలతో ఎమినిటీ సెంటర్ ను అభివృద్ధి చేసి పర్యాటకులకు ఇక్కడి బౌద్ధారామాలు

తరువాయి 2లో..

## సినిమా టికెట్లను పారదర్శకంగా ప్రజలకు అందిస్తాం : పేర్ని నాని



అమరావతి: ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే టీడీపీ పనిగా పెట్టుకుందని మంత్రి పేర్ని నాని విమర్శించారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సినిమా టికెట్ల అంశం త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం టిక్కెట్ల వ్యాపారం చేస్తుందని ప్రతిపక్షం నోటికొచ్చినట్లు మాట్లాడుతుందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకం జరగాలని స్పష్టం చేశారు. ప్రజలకు

తరువాయి 2లో..

**ఆదాయం లేకపోయినా అప్పు చేసైనా**

## రైతులను ఆదుకోవాలి



**డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**

తాడేపల్లి: వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 27 నెలల పాలనలో 14 నెలలు కోవిడ్‌కే పోయిందని, అయినా సీఎం జగన్ చెప్పిన ఏ మాటను వెనక్కి తీసుకోకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆదాయం

తరువాయి 2లో..

## వైసీపీ కార్పొరేటర్ కామేశ్వరి పై కేసు నమోదు

**ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్న బంధువులు**



విశాఖ క్రైం / కంచరపాలెం : వైసీపీ మహిళా కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆమే తండ్రి ( రిటైడ్ హెడ్ కానిస్టేబుల్ ) కొరిబిల్లి చిన్నారావు లపై కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో వేధింపుల కేసు నమోదయింది. ఈమేరకు పాత గొడవలు కక్ష పెట్టుకొని మహిళా కార్పొరేటర్, ఆమె తండ్రి కలిసి ఆడపడుచుపై దాడి చేయడంతో, బాధితురాలు ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది. ప్రస్తుతం బందువులు ఆమే ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం ఊర్వశి జంక్షన్ కూడలి సమీపంలోని అరుంధతి నగర్ లో కోరుబిల్లి నందిని నివాసముంటూ ప్రస్తుతం సచివాలయంలో పనిచేస్తుంది. పాత కక్షల నేపథ్యంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగి గతంలో కేసులు నమోదయ్యాయి. ఇదిలా వుండగా ఈనెల 11న లోక్ అదాలత్ లో ఇరువురు కేజీలు రాజీ పడ్డారు.

ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 47వ వైసిపి కార్పొరేటర్ కామేశ్వరి, అమె తండ్రి కే చిన్నారావు కలిసి కోడలు నందినిపై దాడి చేశారు. దీంతో ఆమె డెటాల్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కంచరపాలెం మెయిన్ రోడ్ లో గల రామారావు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అపస్మారకస్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. సమాచారం. విశయం తెలుసుకున్న కంచరపాలం ఎస్ఐ దివ్యభారతి ఆస్పత్రికి చేరుకుని బాధితురాలు నుండి వాంగ్మూలం తీసుకుంటున్నారు. బాధితురాలి తల్లి నారాయణమ్మ పిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీకి చెడ్డపేరు తెస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు

**- కుటుంబ కలహాలు పార్టీతో ముడి పెట్టవద్దు - ఇప్పటికే కార్పొరేటర్ కుటుంబం పై పలు ఫిర్యాదులు**

**- ఎన్నిసార్లు మందలించిన మహిళా కార్పొరేటర్ కుటుంబ సభ్యుల్లో మార్పు రావటం లేదు**


*ఆమె మహా విశాఖ నగరపాలక సంస్థ 47 వ వార్డు ప్రథమ పౌరురాలు. వార్డులో ఉన్న మహిళలకు అండదండగా ఉంటూ పదిమందికి మంచిని పంచుతూ తన సహాయ సహకారాలు అందిస్తూ నేనున్నానంటూ భరోసా కల్పించాల్సిన వార్డు ప్రథమ పౌరురాలే సొంత ఆడపడుచును (స్వయానా అన్న భార్య పై) వేధింపులకు గురిచేస్తూ చిత్రహింసలు పెడుతున్న వైనం.*

క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సంబంధిత వ్యక్తులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు హెచ్చరించారు. గ్రేటర్ విశాఖ 47 వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆమె ఆడపడుచు పై దాడి చేశారంటూ వచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన కె కె రాజు మంగళవారం ఉదయం నార్త్ పార్టీ కార్యాలయానికి పిలిపించి కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరి కుటుంబ సభ్యులు తీవ్రంగా హెచ్చరించారు.

కుటుంబ కలహాలు ఉంటే కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి గాని పార్టీతో ముడిపెట్టి పార్టీ పరువును బజారుకు ఈడ్చవద్దన్నారు. ఇప్పటికే 47 వ వార్డు కార్పొరేటర్ కుటుంబ సభ్యులు పై పలు ఫిర్యాదులు వచ్చాయని, ఈ విషయమై చాలా సార్లు వారించడం జరిగిందని కానీ మీలో ఎటువంటి మార్పు రాలేదని కెకె రాజు హెచ్చరించారు.



# 18న వపా చిత్రకళా ప్రదర్శన




ములగాడ: ప్రముఖ చిత్రకారుడు దివంగత వడ్డాది పాపయ్య శత జయంతి ఉత్సవాన్ని ఈనెల 18న నగరంలోని ద్వారకా నగర్ లో గల పబ్లిక్ లైబ్రరీలో నిర్వహిస్తున్నట్టు చిత్రకళా పరిషత్ కార్యదర్శి సుంకర చలపతి రావు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా పరిషత్ ప్రచురించిన శత జయంతి ప్రత్యేక సంచికను రాష్ట్ర అధికార భాష కమిషన్ చైర్మన్ పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఆవిష్కరిస్తారని చలపతిరావు తెలిపారు. వ పా చిత్రకళా ప్రదర్శనను ఏయూ లలితకళల విభాగం అధిపతి శిష్ట శ్రీనివాస రావు ప్రారంభిస్తారన్నారు. వ పా ఏకైక శిష్యులు ఇప్పిలి జోగి సన్యాసి రావు ను ఈ సందర్భంగా సన్మానిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు కళాసాగర్, అల్లు రాంబాబు, రమేష్, దాడి సత్యనారాయణ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ఇంటింటి ప్రచారం చేయండి

**- జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు**




విశాఖపట్నం :- సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాపించకుండా ప్రజలను చైతన్యవంతులుగా చేయాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు మలేరియా సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం "డ్రై డే" సందర్భంగా నాల్గవ జోన్ 31వ వార్డు పరిధిలో భీమ నగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ వారంలో రెండు రోజులు మంగళవారం, శుక్రవారం "డ్రై డే" పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, మలేరియా సిబ్బందిని ఆదేశించారు. మలేరియా సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య వివరాలను అడిగి, ఇంటిలో ఉన్న వారిచే గోడ పై ఉన్న స్టిక్కర్ పై సందర్శించినట్లుగా సంతకం చేయించాలని ఆదేశించారు. వార్డు లోని ప్రజా మరుగు దొడ్లను పరిశీలించి, మరుగుదొడ్లు ఉపయోగించిన వెంటనే శుభ్రం చేసి ఫినాయిల్ తో కలిగించేలా చూడాలని సూచించారు. అనంతరం భీమ్ నగర్ పరిసర ప్రాంతాలలో, సీజనల్ వ్యాధులపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. వార్డులో ప్రతీ దుకాణాల ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండాలని, చెత్త డబ్బాలు పెట్టని దుకాణాదారు వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నారావు, మలేరియా సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విద్యుత్ ఛార్జీలు పేరుతో అక్రమ వసూళ్లు ఉపసంహరించుకోవాలి



గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం అదనపు విద్యుత్ ఛార్జీలు పేరుతో అక్రమ వసూళ్లుకు పాల్పడడం దారుణం మని ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం గాజువాక డివిజన్ ఆధ్వర్యంలో ఆటో నగర్ సబ్ స్టేషన్, కరెంట్ ఆఫీస్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం చీప్ ఇంజనీర్ కి వినతి పత్రం అందజేశారు.

సిపిఎం పార్టీ గాజువాక డివిజన్ సీనియర్ నాయకులు, ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, జి.సుబ్బారావు, సీపీఎం పార్టీ గాజువాక జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం. రాంబాబు మాట్లాడుతూ, గృహములకు మూడు కేటగిరీలు విద్యుత్ విధానం రద్దు చేయాలని, 2014 నుండి 2019 వరకు అదనపు విద్యుత్ ఛార్జీలు పేరుతో అక్రమ వసూళ్లు ఉపసంహరించుకోవాలని, ప్రజలపై 3669/- కోట్ల రూపాయలు విద్యుత్ భారాన్ని రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ విద్యుత్ చార్జీలను రద్దు చేయండి అని జగనన్న ప్రభుత్వం పేద ప్రజానీకానికి కరెంటు షాక్ కొట్టిందని ధ్వజ మెత్తారు. అసలే కరోనా విజృంభిస్తున్న టైం, పనులు లేక పస్తులు ఉంటూ , సొంత ఇల్లు, లేక ఇంటి అద్దెలు కట్టలేక, నానాఅవస్థలు పడుతున్న టైములో కరెంటు బిల్లు భారం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో పెంచిన ఛార్జి వల్లే అల్లాడే పోతుంటే మరల ఈ విద్యుత్ మోత వల్ల బ్రతికేది ఎలా అని అన్నారు. వెంటనే చేసిన అగ్రిమెంటు రద్దు చేసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురి కాగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలగాని అప్పారావు,రమణ, కిరీటం, గణేష్, రాము, శ్రీను, నాగేశ్వర రావు,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డు సమస్యలకు సత్వర పరిష్కారం



మధురవాడ : వార్డు అభివృద్దే ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తు మెరుగైన అభివృద్ధి అందిస్తామని 6 వార్డు కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మీ ప్రియాంక అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం పీఎం పాలెం లో గల లక్ష్మీ వాణి పాలెం లో అధికారులతో కలిసి పర్యటించి స్థానికులను అడిగి సమస్యలపై ఆరా తీశారు అలాగే అక్కడ జరుగుతున్న కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ పారిశుద్ధ్యం, కాలువల పరిశుభ్రత మరియు వీధిలైట్లు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని సత్వరం వాటిని పరిష్కరించే దిశగా అధికారులను కోరామన్నారు. అలాగే గత 20 ఏళ్లుగా సింగిల్ ఫేస్ విద్యుత్తు లైన్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరో నెల రోజుల్లో త్రీఫేస్ లైన్ గా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అనంతరం సుమారు 3.8 లక్షల రూపాయలతో వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చేతి బోర్లను సేవా నగర్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్, వైసిపి వార్డు అధ్యక్షుడు అప్పలరాజు, గాదె రోసి రెడ్డి, పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, గ్రామ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### చరిత్ర ఇచ్చిన వారసత్వ సంపదను కాపాడుకుంటూ...

## భవిష్యత్ తరాలకు అందివ్వాలి



పర్యాటక ప్రాంతంగా, చారిత్రక ప్రదేశంగా ఆకట్టుకుంటుందని అన్నారు. తొట్లకొండకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని.బుద్ధులు ధ్యానం చేసుకున్న పవిత్ర స్థలమని అన్నారు. కొవిడ్ కారణంగా తగ్గిన టూరిజం శాఖ ఆదాయాన్ని పెంచేందుకు సరికొత్త ప్రణాళికలతో ముందుకెళు తున్నామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. తొట్లకొండలో మెడిటేషన్ సెంటర్ తో పాటు. ఇక్కడకి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. పర్యాటకుల సౌలభ్యం కోసం టూరిజం శాఖలో కొత్తగా ఒక యాప్‌ను తీసుకువస్తున్నట్లు మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు.ఈక్రమంలోనే

ఋషి కొండ నుంచి భీమిలి మధ్య ప్రాంతంలో తొట్లకొండ, ఎర్రమట్టి దిబ్బలు వంటి ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దీని ద్వారా ఆర్కే బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలే కాకుండా.చారిత్రక కట్టడాలను కూడా వీక్షించడం ద్వారా పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తద్వారా పర్యాటకంగా ప్రభుత్వానికి ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. సెప్టెంబర్ నుంచి మరో నాలుగు నెలలపాటు పర్యాటకులు ఎక్కువగా వస్తారని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. యారాడ నుంచి భీమిలి మధ్యలో దాదాపు 9 బీచ్ లు ఉన్నాయని.చెన్నై, కేరళ, గోవా తరహాలో వీటిని కూడా అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా మార్చే ఉద్దేశముందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి ఈ విషయాల్ని తీసుకెళ్లి విశాఖ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. తొట్లకొండలో వీఎంఆర్డీఏ ఆర్థిక సహకారంతో మహాస్థూపం పునఃనిర్మాణంతోపాటు 64 స్థంభాల సమావేశ మందిరం, విషయ సూచిక బోర్డులు కూడా మరమ్మత్తులు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి, జీవీఎంసీ చీఫ్ విప్, ఆరోవార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ అధికారులు, వైసీపీ కార్పొరేటర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం ఉండకూడదు

ఆరోగ్యం బాగోలేకపోయినా అందరూ కూడా ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితి ఉండాలని సీఎం వైఎస్ జగన్ ఆకాక్షించారు. ఆస్పత్రుల నిర్వహణలో పర్యవేక్షణ స్థాయి బలోపేతంగా ఉండాలని, నిర్ణీత రోజులకు మించి సెలవులో ఉంటే.. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించి వివరాలు అందించిన అధికారులు ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు 2 సార్లు 104 ద్వారా వైద్యుల సేవలు ఉండేలా విధివిధానాలు నవంబర్ 15 నుంచి 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు వచ్చే జనవరి 26 నుంచి పూర్తి స్థాయిలో అమలు జనాభానుకూడా దృష్టిలో ఉంచుకుని ఆమేరకు 104 లను వినియోగించాలని సీఎం ఆదేశం అలాగే విలేజ్ క్లినిక్స్ విధివిధానాలను, ఎస్ఓపీలను ఖరారుచేయాలన్న సీఎం పీహెచ్‌సీలో కనీసం ఇద్దరు డాక్టర్లను ఉంచాలని, ఒక డాక్టరు పీహెచ్‌సీలో సేవలు అందిస్తుండగా, మరో డాక్టరు 104 ద్వారా ఫ్యామిలీ డాక్టర్ విధానంలో సేవలు అందించేలా చూడాలన్న సీఎం కొత్త పీహెచ్‌సీల నిర్మాణాలు కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్న కోవిడ్ 19 నివారణ, నియంత్రణ చర్యలతో పాటు వ్యాక్సినేషన్‌పై సీఎంకు వివరాలు అందించిన అధికారులు ఏపీలో మొత్తం యాక్టివ్ కేసులు 14,652 పాజిటివిటీ రేటు 2.23 శాతం, రికవరీ రేటు 98.60 శాతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు 2699, కోవిడ్ కేర్ సెంటర్లలో చికిత్స పొందుతున్నవారు 854, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్నవారి బెడ్స్ 91.66 శాతం, ప్రైవైటు ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్నవారి బెడ్స్ 71.04 శాతం, 104 కాల్ సెంటర్‌కు వచ్చిన ఇన్‌కమింగ్ కాల్స్ 753

ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 21 ఫీవర్ సర్వేలు పూర్తయ్యాయి

రాష్ట్ర వ్యాప్తంగా జీరో కేసులు నమోదైన సచివాలయాలు 10,541, పాజిటివిటీ రేటు 3 శాతం కంటే తక్కువ నమోదైన జిల్లాలు 9, పాటిజివిటీ రేటు 3శాతం కంటే ఎక్కువున్న జిల్లాలు 4

**థర్డ్ వేవ్ సన్నద్ధత**

అందుబాటులో ఉన్న ఆక్సిజన్ డీ టైప్ సిలిండర్లు 27,311 అందుబాటులో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు 20,964, ఇంకా రావాల్సినవి 2493, 50 అంతకంటే ఎక్కువ బెడ్స్ ఉన్న 140 ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్లు ఏర్పాటు, 11 అక్టోబరు నాటికి 140 ఆస్పత్రుల్లో అందుబాటులోకి రానున్న పీఎస్ఏ ప్లాంట్లు

**వ్యాక్సినేషన్**

ఇప్పటివరకు సింగిల్ డోసు వ్యాక్సినేషన్ పూర్తైన వారు 1,33,30,206 రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తైన వారు 1,08,54,556, మొత్తం వ్యాక్సినేషన్ (సింగిల్, డబుల్ డోసు కలిపి) పూర్తైన వారు 2,41,84,762 వ్యాక్సినేషన్ కోసం వినియోగించిన మొత్తం డోసులు 3,50,39,318

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కోవిడ్ టాస్క్‌పోర్స్ కమిటీ ఛైర్మన్ ఎం టీ కృష్ణబాబు, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, 104 కాల్ సెంటర్ ఇంఛార్జి ఎ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆరోగ్యశ్రీ సీఈఓ వి వినయ్‌చంద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్‌రెడ్డి, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జే వి యన్ సుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఆదాయం లేకపోయినా అప్పు చేసైనా రైతులను ఆదుకోవాలి

లేకపోయినా అప్పు చేసైనా రైతులను ఆదుకోవాలని ఆయన భావించారని, అందుకు నిదర్శనమే రైతు భరోసా కింద రూ. 17,030 కోట్లు రైతులకు చెల్లించడం, పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అయితే చంద్రబాబు కొత్తగా రైతు ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, ఆయన హయాంలో రైతులను విస్మరించి ఈ రోజు రైతు కోసం అంటూ రావడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు.

రుణమాఫీ, 9 గంటల విద్యుత్ సరఫరా, 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని గతంలో రైతులకు మాయమాటలు చెప్పిన చంద్రబాబుకు ఇప్పుడు మళ్లీ రైతులు గుర్తుకు వచ్చారా అని ఎద్దేవా చేశారు. అసలు వ్యవసాయం దండగ అన్న వ్యక్తి అధికారం పోయాక రైతు కోసం పోరాటం అనడం వింతగా ఉందని, దీన్ని ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

### సినిమా టికెట్లను పారదర్శకంగా ప్రజలకు అందిస్తాం : పేర్ని నాని

మంచి చెయ్యడం కోసమే ప్రభుత్వం ఈ ఆలోచన చేసిందన్నారు. కానీ దీనిపై కొందరు మేధావులు బయలుదేరారని, వారు దీని నేపథ్యం గమనించాలని సూచించారు. సినిమా టికెట్లను పారదర్శకంగా ప్రజలకు అందిస్తామన్నారు. నిబంధనలకు లోబడే షోలు ప్రదర్శించాలని చెప్పారు.

# నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు**



శ్రీకాకుళం : జిల్లాలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఇలా అన్ని వర్గాల వారికి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.మంగళవారం గార ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుటుంబ ఆరోగ్య మిషన్ సర్వే ప్రకారం పోషకాహార లోపం గల దేశాలలో మనదేశం కూడ ఉందని చెప్పారు. ఈ సమస్యను పూర్తిగా పారద్రోలేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పోషకాహారాన్ని అందించే కార్యక్రమాలను ప్రారంభించా యని, అందులో భాగంగా సెప్టెంబరు 1 నుండి 30వ తేది వరకు పౌష్టికాహార మాసోత్స వాలను నిర్వహించు కుంటు న్నట్లు శాసనసభ్యులు తెలిపారు. మన పూర్వీకులు రోజుకు 18 గంటలు పని చేసేవారని, అందువలన వారు శారీరకంగా ఆరోగ్యంగా ఉండే వారని, కాని ప్రస్తుతం అటు వంటి పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఇలా అన్ని వర్గాల వారికి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.ఇందుకోసం రూ.1843 కోట్లు పైబడి ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వాలు ఇదే పథకానికి రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేసాయని,ఈ ప్రభుత్వం రెండున్నర రెట్లు పై బడి ఖర్చు చేస్తోందని గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా 30 లక్షలకు పైబడి గర్భిణులు, బాలింతలు,పిల్లలు లబ్ధిపొందు తున్నట్లు తెలిపారు. పౌష్టికాహా రాన్ని అందించాలని ఒక్కొక్క రికి నెలకు సుమారు రూ. 1300 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాక్షించారు. తొలుత గార ఐ.సి.డీ.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్మయిదేవి, ఐ.సి.డి.ఎస్ అధికారి రాధ మాధవి, మెడికల్ ఆఫీసర్, గార మండల తహసీల్దార్,ఎం.పి.డి. ఓ,రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యులు గొండు రఘురాం, మాజీ మండలపరిషత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక కార్పొరేషన్ సంచాలకులు ముంజేటి కృష్ణ మూర్తి, మాజీ డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, బరాటం రామ శేషు, గొండు కృష్ణ మూర్తి, సర్పంచ్ లు పీస గోపి, గోలివి వెంకట రమణ, కొయ్యానా నాగభూషన్, నల్ల నారాయణ మూర్తి, గొల్లంగి వెంకట రమణ, తమ్మిన రాజు, మార్పు పృథ్వి, అరవల రాము, సిమ్మ ధర్మ, కొనాడ నర్సింహులు, ఉదయ్ భాస్కర్, రమణ, గౌరి పతి నాయుడు, రాము, మహేష్, గడయ్యా, మార్పు దుర్గ ప్రసాద్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కోవిడ్ యాక్షన్?



అరకులోయ : మండలంలోని గన్నెల పంచాయితీ తడక., పొలంగూడ, గ్రామాలలో మంగళవారం గన్నెల పిహెచ్‌సి సిబ్బంది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని యాక్షన్ వేస్తు న్నట్లు హెల్త్ సిబ్బంది అన్నారు చాలామంది మిగిలి ఉన్నారన్నారు వారందరినీ యాక్షన్ సిద్ధంగా ఉందన్నారు ప్రతి ఒక్కరూ సహ కరించి స్త్రీ. పురుషులు. ప్రతి ఒక్కరూ సహకరించి వినియోగించు కోవాలన్నారు.

# ఒరిగిపోయిన ఆర్టీసీ బస్సు




గొలుగొండ : కేడీపేట నర్సీపట్నం రోడ్డు మార్గంలో అడవి ప్రాంతంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించబోయి ఆర్టీసి బస్సు రోడ్డుపై నుంచి పక్కకు దిగిపోవడంతో వచ్చేపోయే వాహనాలకు అంతరాయం ఏర్పడింది.

# సచివాలయం సిబ్బందికి అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం : జివియంసి 4 వ జోన్ 33 వార్డ్ లో వార్డ్ సెక్రటరీ లు వార్డ్ ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కరోనా వాక్సిన్ 18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ అపోహలు వీడి వేసుకోవాలని కరోనా నుండి రక్షణ పొందాలని మరియు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా రాకుండా వారం లో డ్రై డే పాటించి పరిసరాల శుభ్రత పాటిం చాలని, వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శి అమృత దీప్తి మాట్లాడుతూ మహిళలు దిశా యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయం లో రక్షణ పొందవచ్చు అని సూచనలు చేసారు ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ సిటీ సెక్రటరీ శ్రీ పాల శ్రీహరి రెడ్డి, వార్డ్ సెక్రెటరీలు పి వి కిరణ్ కుమార్, రాజు, షాహిద్, జాన్ బాబు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ బూడి



దేవరాపల్లి : మాడుగుల నియోజవర్గం పరిధిలోని దేవరాపల్లి మండలం తెనుగుపూడి గ్రామంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు పలు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. తెనుగుపూడిలో జరుగుతున్నటువంటి బల్క్ మిల్క్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ పనులను సందర్శించి ఇంజనీరింగ్ అధి కారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పనుల్లో నాణ్యత క్వాలిటీ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, తెనుగుపూడి ఉపసర్పంచ్ కాటిపాము పెదనాయుడు, సలాది కొండలరావు, కిల్లాన శ్రీనివాస రావు, పెంటకోట శ్రీను, చామంతులు చిన్న, షేక్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల మృతికి కారణమైన

[illegible]

పరవాడ : ఫార్మాసిటీ రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల సర్వే నెం.176లో గల 40 ఎకరాల పెద్ద చెరువులో లక్షలాది విలువ చేసే చేపలు విలవిలలాడుతూ చనిపోయాయి. దీనికి కారణం రాంకీ యాజమాన్యం పరవాడ ఫార్మాసిటీ నుండి రసాయన కాలు ష్యాన్ని, వ్యర్థజలాలను పెద్ద చెరువుల్లో మళ్ళించడం, చెరువులో నీరు కాలుష్యం వల్ల వేలాది చేపలు మృత్యువాతపడ్డాయి. చెరువు చుట్టూ 100 ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేసు కుంటున్నారు. ఈ విషతుల్య పదార్థాల వల్ల చేపలు, సాగులో వుండే వరి, తదితర పంటలకు నష్టం కలుగుతుంది. ఈ రసాయన విషవ్యర్థాల వల్ల ప్రజలు కూడా పెద్దఎత్తున ప్రభావానికి గురౌ తున్నారు. ఆహారం విషతుల్యమౌతుంది. గత ఏడాది అక్టోబరు 30న ఇలాంటి సంఘటనే జరిగి వేలాది చేపలు చనిపోతే రాంకీ యాజమాన్యం హామీ ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. గత అనేక సంవత్సరాల నుండి ఈ పెద్ద చెరువు కాలుష్యానికి గురౌతున్నది. ప్రతి ఏడాది మత్స్య సంపద ద్వారా వచ్చే ఆదాయంతో చెరువును రైతులు అభివృద్ధి చేసుకుంటున్నారు. రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన మత్స్య సంపద దెబ్బతింటున్నది. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయంపై గతంలో కాలుష్య నియంత్రణ మండలి వారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ సంఘటన తెలియజేస్తున్నది.జిల్లా కలెక్టర్ స్పందించి లక్షలాది విలువ చేసే చేపల మృతికి, మత్స్య సంపదను నాశనం చేస్తూ వ్యర్థజలాలను చెరువులో వదులుతున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

# పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలి

హుకుంపేట : పాడేరు మండలం అండిభ పంచా యితీలో పర్యటనలో భాగంగా అడపా రాయి స్కూల్ ను సర్పంచ్ తమర్ల సత్య నారా యణ సందర్శించడం జరి గింది. విద్యార్థులతో ముఖ ముఖీ గా మాట్లాడటం జరి గింది. సలహా సూచనలు ఇవ్వడం జరిగింది.

అందరూ బాగా చదువుకోవాలని సూచిం చారు. అనంతరం సర్పంచ్ తమర్ల సత్యనారాయణ మాట్లాడుతూ స్కూల్ లో మెను సక్రమంగా అమలు చేయాలని స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి విద్యార్థికి స్కూల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఒకరు మాస్క్ పెట్టుకోవాలని తెలిపారు. స్కూల్ లో డ్రాపౌట్స్ లేకుండా చూడా లని సూచించారు.


స్వచ్ఛ ఆంధ్ర

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VIZAG ...ahead

Total No of Tenders :4 Date: 14.09.2021

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Down Loading Starting Date | Down Loading Ending Date | Last Date of submission of Bid | Date of opening Tenders | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ANAKAPALLE 'E' Procurement Short Tender Notice No.34/2021-22/ EE-VII / DB/ Dt:13-09-2021 | 1 No | Rs. 4,29,117.48ps | 13-09-2021 @ 05.00 PM | 17-09-2021 @ 02.30 PM | 17-09-2021 @ 03.00 PM | 17-09-2021 @ 03.30 PM | 0891 2746302 |
| 2 | ANAKAPALLE 'E' Procurement Short Tender Notice No.35/2021-22/ EE-VII / DB/ Dt:13-09-2021 | 1 No | Rs. 8,44,196.65 | 13-09-2021 @ 05.30 PM | 21-09-2021 @ 02.30 PM | 21-09-2021 @ 03.00 PM | 21-09-2021 @ 03.30 PM | 0891 2746302 |
| 3 | 'e' Procurement Short Tender Notice No.25/2021-22/EE-I(Works)/ DB, Dt:10-09-2021 | 20 Nos | Rs. 2,36,43,529.00 | 13-09-2021 @ 05.00 PM | 16-09-2021 @ 03.00 PM | 16-09-2021 @ 03.30 PM | 16-09-2021 @ 03.35 PM | 90107 15555 |
| 4 | MECHANICAL SECTION 'e' Procurement Short Tender Notice No.66/ 2021-22/EE(Mech)/DB, Dt:13-09-2021 | 8 Nos | Rs. 47.04 Lakhs | 14-09-2021 @ 04.00 PM | 17-09-2021 @ 04.00 PM | 17-09-2021 @ 05.00 PM | 17-09-2021 @ 05.30 PM | 94908 37666 |

Note: For any other details required in respect of above tender notice please contact concerned phone number before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in For Commissioner

స్వచ్ఛ విశాఖ

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం


# ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని

## ఆర్‌టిఓ కార్యాలయం వద్ద ధర్నా




విశాఖపట్నం : ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) పిలుపు మేరకు విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు మంగళవారం ఆర్‌టిఓ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంలో యూనియన్ నాయకులు డి.అప్పలరాజు, కె.సత్యనారా యణ, పి.రాజ్‌కుమార్ మాట్లా డారు. గత 2సం?ల నుండి కరోనా వైరస్ విస్తరించడంతో రాష్ట్రలో నగరంలో ఆటో కార్మికులకు ఉపాధి దెబ్బ తింది. తినడానికి తిండిలేని పరిస్థితిలో ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నారు. రవాణ శాఖ పెంచిన చలానాలు తగ్గించాలని ఆటో కార్మికులకు 6నెలల పాటు 7,500/-రూలు చొప్పున ఆర్థిక సహాయం చేయా లని, పెట్రోలు, డీజిల్ ధరలు జిఎస్‌టి పరిధిలోనికి తేవాలని కేరళ రాష్ట్రం వలె ఆటో కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, స్యామ్‌సన్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# విలువల వ్యవస్థను నిర్మించాలి

- సమిష్టిగా పనిచేస్తూ వర్సిటీ ప్రగతిని సాధించాలి - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్సిటీ : విశ్వవిద్యా లయంలో విలువ లతో కూడిన వ్యవస్థను నిర్మించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళ వారం ఏయూ న్యాయ, ఫార్మశీ, సైన్స్, ఆర్ట్స్ కళాశాల ఆచార్యు లను ఉద్దేశించి నాక్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సమిష్టిగా పనిచేస్తేనే వర్సిటీ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. 2023లో జరిగే నాక్ కమిటీ పర్యటను నేటి నుంచి సన్నాహం కావాల్సిన అవసరం ఉందన్నారు. నాక్ తమ విధానాలను పూర్తిగా మార్చుచేసిందని, దీనిపై ఆచార్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల భావనలు, వారి అభిప్రాయాలు ఎంతో ప్రభావం చూపుతా యన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎదురవుతున్న పోటీ తత్వం ఎదుర్కొనే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్యులే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారన్నారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న కళాశాలలు సైతం నాక్ గుర్తింపును సాధించాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యతను ఆచార్యులు స్వీకరించాలని సూచించారు. అనుబంధ కళాశాలకు దిశానిర్దేశం చేస్తూ వారిని నడిపించాలని తెలిపారు.గడచిన ఏడాది కాలంలో విశ్వవిద్యాలయంలో గణనీయమైన స్థాయిలో మౌళిక వసతుల కల్పన జరిగిందన్నారు. విభాగాలు, కళాశాల సమిష్టిగా పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యపడతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆంధ్రవిశ్వ విద్యాలయం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూను నిలపాలని ఆయన ఆకాంక్షిస్తున్నారన్నారు. దీనికి అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

జాతీయ స్థాయిలో దేశఅభ్యున్నతికి ఉపయుక్తంగా నిలచే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, ఏయూ నాక్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఆచార్య కె.రాంజీ, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, టి.శోభశ్రీ, ఎస్. సుమిత్ర, వై.రాజేంద్ర ప్రసాద్, కె.విశ్వేస్వర రావు, ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజవర్గ స్థాయి లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి కృషి



భీమునిపట్నం : ఏపీ లో జరుగుతున్న అక్రమాలు అన్యాల పై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లా వెంకటరావు అన్నారు. మంగళవారం తగరపు వలస ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ. భీమిలి నియోజవర్గ స్థాయి లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి కృషి చేస్తు న్నామని అలాగే నియో జక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి గత వైభవం తీసుకు వస్తామని తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయ కుడు కె శివశంకర్ మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకొని వెళతా మని అలాగే విద్యుత్ ఛార్జీలు పెంపుకు నకు నిరసనకు గా చిట్టి వలస ఏ ఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి రమణ జీ మహేష్ , సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన



గాజువాక : పిట్టవాని పాలెం గ్రామం యాత శెట్టి బలిజ వీధిలో గ్రామస్తులు ఆధ్వ ర్యంలో అన్నసమారాధన ఘనంగా నిర్వహిం చారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీ విచ్చేసి దైవ దర్శనం చేసుకొని అన్నసమా రాధన కార్యక్రమాన్ని ప్రారం భించారు.

ఈ కార్యక్రమంలో యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అండీ బోయిన అప్పారావు, కడవల ఈశ్వర్ రావు, కడవల నాయుడు, పిల్లి నూకరాజు, అండి బోయిన రామునాయుడు, శ్రీను, రాము, పీత సన్యాసిరావు రమణ, అప్పలమూర్తి, పాత్రుడు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయండి

## మాకవరపాలెం మండల టీడీపీ సర్పంచ్‌లు డిమాండ్



మాట్లాడుతున్న టీడీపీ సర్పంచ్‌లు

మాకవరపాలెం : కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని మాకవరపాలెం మండల టీడీపీ సర్పంచ్ లు డిమాండ్ చేశారు. మంగళ వారం మండలంలోని తామరం ప్రభాకరరాజు ఇంటి వద్ద టీడీపీ సర్పంచ్‌ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా...

టీడీపీ సర్పంచ్‌లు మాట్లా డుతూ సర్పం చ్‌లుగా ఎన్నికై ఏడు నెలలు కావస్తున్నా 15వ సంఘం ఆర్థిక సంఘం నిధులు వాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించకుండా నిధులను దారిమళ్లించడం జరిగిం దన్నారు. కనీసం స్వీపర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కనీసం గ్రామాల్లో ఒక బల్బు కూడా వేయలేక పోతున్నామన్నారు. దీనిపై రాష్ట్రప్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బూరుగుపాలెం సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ, రాచపల్లి సర్పంచ్ రుత్తల జోగిపాత్రుడు, జెడ.గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, భీమ బోయనపాలెం సర్పంచ్ రుత్తల నందకిశోర్, మాకవరపాలెం ఉప సర్పంంచ్ లాలం రాము తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సాంస్కృతిక విశేషం

ఆయా కాలాల ప్రజల అనుభవాల, భావాల, అభిరుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అం తకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైస లు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పు డు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసు కోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభి మన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్లు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# నాలుగవ జోన్లో వేలం నిర్వహణ

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, నాలుగవ జోన్ పరిధిలో మూడు సంవత్సరాలు గుత్తకు ఇచ్చుటకు దిగువ తెలుపబడిన తేదీలలో నాలుగవ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించాబడునని జోనల్ కమిషనర్ బి.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. తేది.23-09-2021న ఉదయం 11.00గంటలకు టి.ఎస్.ఆర్. వాణిజ్య సముదాయం (మొదటి అంతస్తు) దుకాణం నంబర్లు 4 (ఎన్.బి.), 5, 6, 7, 10, 11, 12(S.T.), 14, 16(ఔవీ), 17 18 (S.C.), టి.ఎస్.ఆర్. వాణిజ్య సముదాయం (కింద అంతస్తు) దుకాణం నం. 17 (S.C.), 19, 25, 26, 39, 48 టి.ఎస్.ఆర్. వాణిజ్య సముదాయం (పడమటి వైపు) దుకాణం నం.1, జడ్జి కోర్ట్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయం దుకాణం నం. 1, 2, 4, 5, 7 (S.C.) కావున ఆసక్తి గల గుత్తేదారులు, సంస్థలు బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చునని పూర్తి వివరముల గూర్చి జివిఎంసి నాలుగవ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

# విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు.

వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ గ్రీవెన్స్ లో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ వావిలపల్లి ప్రసాద్,కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర డైరెక్టర్లు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,42వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, నర్సీపట్నం సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ పృథ్వీ, శైలేష్,వసంతల అప్పారావు,సునీల్, తదితరులు పాల్గొన్నారు.



*విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామ సమీపంలో రాబడిన సమాచారం మేరకు ఎస్సై పి.ప్రసాదరావు మరియు సిబ్బంది నగదుతో కాయిన్ గేమ్ ఆడుతున్న వారిపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి, 14 బైక్ లు,11 సెల్ ఫోన్ లు, రూ.1,61,900/- నగదును స్వాధీనం చేసుకున్న పాయకరావుపేట పోలీసులు.*

## బహ్రాయిన్ లో చిక్కుకున్న ఏపి వలస కార్మికుల రక్షణ కొరకు తక్షణ చర్యలు చేపట్టిన విదేశీ వ్యవహారాల శాఖా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన విజయసాయి రెడ్డి

పనిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి పూర్తిగా సద్దుమణిగిందని, వలస కార్మికులు ఫ్యాక్టరీల యాజమాన్యాలు ఇరు వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు కృషి చేసిన ఎంబసీ అధికారులకు, బహ్రెయిన్ దేశ ప్రభుత్వ అధికారులకూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో హై ఎండ్ స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని ఈ మేరకు పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. విశాఖతో పాటు తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీ, ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలోనూ ఒక నైపుణ్యాభివృద్ధి కాలేజీ ఏర్పాటు కొరకు ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తన ట్వీట్ లో తెలిపారు. నైపుణ్య యూనివర్శిటీలు, కాలేజీల స్థాపించడంతో పాటు ఐటిఐలలోనూ నాణ్యమైన విధ్యను అందించాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు. పరిశ్రమలతో వీటిని అనుసంధానించడం వల్ల మెరుగైన ఉపాధి అవకాశాలు యువతకు లభిస్తాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్ లో మన రాష్ట్రం మరో మైలురాయిని దాటిందని సోమవారం సాయంత్రానికి రాష్ట్రంలో మెత్తం 3.5 కోట్ల డోసులు వ్యాక్సినేషన్ పూర్తయ్యిందని పేర్కొన్నారు. ఒక్కొక్కరినీ వెతుక్కుంటూ వెళ్ళి పంటపొలాల వద్ద పనిచేస్తున్న వారికీ టీకాలు ఇవ్వడం వృత్తి పట్ల అంకితభావాన్ని, ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బందికున్న శ్రద్ధ సూచిస్తుందని అన్నారు. విజయనగరం జిల్లాలో పంటపొలాల వద్ద బురదలో నడుచుకుంటూ వెళ్లి టీకాలు వేసిన వైద్య, ఆరోగ్య సిబ్బంది రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని కొనియాడారు. ఈ మేరకు సంబంధిత ఫోటోలను తన ట్విట్టర్ లో పోస్టు చేసారు.

రాష్ట్రంలో జగన్ గారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో కలిసి పనిచేసేందుకు ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యూనిసెఫ్ ముందుకొచ్చిందని ఆయన వెల్లడించారు. ఇందుకోసం ప్రతి జిల్లాల్లో ఒక్కో ప్రతినిధిని ఆ సంస్థ నియమించిందన్నారు. యూనిసెఫ్ జిల్లాస్థాయిలో తమ ప్రతినిధులను నియమించటం ఇదే తొలిసారని విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాడితే ఫలితాలు ఇలానే ఉంటాయి. విశాఖలో శరవేగంగా ఎలక్ట్రికల్ లోకో షెడ్ నిర్మిస్తుండటం సంతోషకరమని చెప్పారు. వచ్చే నెలలోనే ఇది అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

డీజిల్, ఎలక్ట్రికల్ రైలింజన్లు సర్వీసింగ్ చేసే సదుపాయం కల్పించనుందన్నారు. రైల్వే జోన్ కు ఇదో మణిహారంలా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కవి సమయం

### మధుర భాషణం

**మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం**
**ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట**
**వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం**
**జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి**
**ప్రేమతో కూడిన మధురమైన పలుకులు**
**నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి**
**మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు**
**అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు**
**కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి**
**మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును**
**మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు**
**మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం**
**అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు**
**ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు**
**మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం**
**మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం**

**...కవిత రచన**
**సి . ప్రతాప్**

## పంచాంగం

| మాసం : భాద్రపద; తిథి : నవమి మ.12.40; మూల ఉ.8.21; వ.ఉ.6.51ల 8.20; వ.సా.5.21 ల 6.51. | బుధవారం 15-09-2021 |
| --- | --- |

**మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మ కానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయట పడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

## ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# కబ్జాలుపై పరవాడ తహశీల్దార్ ఉక్కుపాదం

- భూమిని అక్రమదారులు నుండి స్వాధీనం చేసుకున్న అధికారులు - అనధికారికంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదు

- విజయభాను ప్రతినిధితో తహశీల్దార్ బివి.రాణి





పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి పశ్చిమ రెవిన్యూపరిధిలోని అనాధికారికంగా తవ్విన రొయ్యల చెరువులుపై సోమవారం పరవాడ తహశీల్దార్ బివిరాణి, మత్స్యశాఖ ఏడి గోవింధరావు ఉక్కుపాదం మోపారు.పరవాడ సిఐ ఉమామహేశ్వరావు బందోబస్తు నిర్వహించారు. పెద్దయంత్రాలు సహయంతో అనాధికారికంగా ఏర్పాటు చేసిన రొయ్యల చెరువులు గట్లును తొలిగించారు. ఈ సందర్భంగా విజయభాను ప్రతినిధితో తహశీల్దార్ బివిరాణి మాట్లడుతూ సర్వే నెంబర్ 461,1,2,3,4 సబ్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అదేవిధంగా అనధికారికంగా తవ్విన రొయ్యలచెరువులు గట్లును తొలిగించామన్నారు. ప్రభుత్వ భూములును కబ్జా చేసినా ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేపట్టిన ఎంతటివారికైనా సహించేదిలేదుఅన్నారు.

కబ్జాకు గురైనా ఈ రొయ్యల చెరువుల అక్రమణ తొలిగింపు పై స్ధానికులు హర్షం వ్యక్తం చేసారు. స్ధానిక తహశీల్ధార్ బి.విరాణి ని మత్స్యశాఖ అధికారులును పలువురు అభినందించారు.

# గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పాడేరు ఎమ్మెల్యే కోట్టగుల్లి భాగ్యలక్ష్మి




పాడేరు : మండల కేంద్రంలో గల స్ధానిక కృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను పాడేరు ఎమ్మెల్యే కోట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, అధ్యాపకులు పనితీరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యంశాలను బోధించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న మోను పౌష్టికాహారం గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మోనును అందించాలని ఉపాధ్యాయులలను సూచించారు. విద్యార్థినిలతో కలసి భోజనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపెట్టే విద్య కానుక కిట్లు, యూనిఫామ్, బ్యాగ్, షూ, సక్రమంగా పాఠశాల విద్యార్థులకు చేరుతున్నయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టరుని పరిశీలించడం తనిఖీ చేశారు. అలాగే చింతల వీధి గ్రామ పంచాయితి సచివాలయన్ని సందర్శించి తనిఖీ చేశారు.గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు సక్రమంగా అందిస్తున్నారా అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సచివాలయ సిబ్బంది సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పౌర సేవలు సత్వరమే అందించాలన్నారు.ఎమ్మెల్యేతో పాటు, సర్పంచులు, ఎంపిటిసిలు అభ్యర్థులు, యూత్ ఐకాన్ లీడర్ కొట్టగుల్లి. కొండాజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గృహ సంపర్క్ అభ్యాన్ సమావేశం



భీమునిపట్నం : తగరపువలస లో గృహ సంపర్క్ అభ్యాన్ లో భాగం గా జివియంసి రెండవ వార్డ్ బి జె పి అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి అధ్యక్షతన గృహసంపర్క్ కార్యక్రమం సంభందించిన సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మరియు మండలం ఇంచార్జి వాసుపల్లి శ్రీహరి నాయకులు కురుమెళ్ల కవిత, శీరపు. గోవిందరావు, గుజ్జు గుణాదేవి, పెదగాడా. విజయ, రిక్కా మంగ వేణి, నర్సుబాయి, శీరపు. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# 20 గ్రామాల ప్రజలకు రహదారి ఏర్పాటు నిమిత్తం వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలి

## తూర్పు కోస్తా రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్‌ని కలిసి కోరిన రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ సభ్యులు



విశాఖపట్నం : తూర్పు కోస్తా రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్‌ని జీవీఎల్ నరసింహారావు రాజ్యసభ సభ్యులు మరియు బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ పి.విష్ణు కుమార్ రాజు, కెఎన్ఆర్ మరియు ఇతర బిజెపి నాయకులు కలిసిన సందర్భంలో ప్రయాణికులకు మరియు విశాఖ వాసులకు మరియు ఈ ప్రాంత రైల్వే ఉద్యోగులకు ఉన్నటువంటి సౌకర్యాలు మరియు వారి సమస్యల గురించి మరియు అరకు ప్రాంతం నందు పర్యాటకుల సౌకర్యార్థం విస్తాడోమ్ అదనపు కోచ్ ను ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అంతేకాకుండా ఎల్లపు వాని పాలెం వద్ద 20 గ్రామాలకు కలిపేటువంటి అండర్ పాస్ ను వెడల్పు చేసే నిమిత్తం తద్వారా ఇరవై గ్రామాల ప్రజలకు మరింత సౌకర్య వంతమైనటువంటి రహదారి ఏర్పాటు నిమిత్తం వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని డిఆర్ఎం అనూప్ కుమార్‌ని కోరడం జరిగింది.

# అక్టోబర్ 2 నాటికి సచివాలయ భవనాలు అందుబాటులో తీసుకురావాలి : ఐటిడిఎ పిఓ గోపాల్‌కృష్ణ



పాడేరు : మండలంలోని పాత పాడేరు, సుండ్రుపుట్టు సచివాలయ భవనాలు అక్టోబర్ 2 నాటికి అందుబాటులో తీసుకురావాలని ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణ రోణంకి టీడబ్ల్యూ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణ పాత పాడేరు, సుండ్రుపుట్టు సచివాలయులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు.సిబ్బంది కదలికను మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశిం చారు. పాత పాడేరు సచివాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని సచివాలయ కార్యదర్శిని ఆదేశించారు. సచివాల యంలో ఫైబర్ నెట్ మరమ్మత్తులు చేసి వినియోగం లోకి తీసుకురావాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, పౌర సేవలు సత్వరమే అందించా లన్నారు. సుండ్రుపుట్టులో డ్రైనేజీ సమస్య, త్రాగునీరు సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు పివోను కోరారు. డిసెంబర్ 31 నాటికి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో

# పోషకాహార మాసోత్సవాలు



విశాఖపట్నం : పోషకాహార మాసోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ పరిధిలోని అర్బన్-II ప్రాజెక్టు సీడీపీవో శ్రీలత మేడమ్ ఆదేశాల ప్రకారము లలితా చాకలిగెడ్డ సెంటరు అంగన్‌వాడీ కార్య కర్త ఏఎన్ఎం ఆషాలత కలిసి గర్భిణీలు, బాలింతలు, ఎస్ఏఎం, ఎమ్ఏఎం పిల్లల ఇల్లుకు గృహ సందర్భనకు వెళ్లి వారు తీసుకోవలసిన ఆహారము గురించి వివరంగా తెలియపరుస్తూ...

పోషకాహారం తీసుకొననిచో కలుగునటువంటి నష్టాలు, మరియు వచ్చు వ్యాధుల గురించి వివరంగా తెలియపరిచినారు.

# ముసిడిపల్లిలో ఘనంగా హిందీ దినోత్సవం



దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా హిందీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీ పద్యాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పా టైన సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ హిందీ ఆవశ్యకతను తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఉదయభాస్కర్, ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, హిందీ ఉపాధ్యాయురాలు సుజాత, పిడి అప్పారావు, కె.వి.రమణ, సోమి నాయుడు, సుకన్య, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కవి ఆచార్య

# అత్తలూరి నరసింహారావు మృతి

విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖాధిపతి, నిరసన కవి ప్రముఖ ప్రగతిశీలవాది, విరసం కృష్ణాబాయి గారి అల్లుడు ఆచార్య అత్తలూరి నర్సింహ రావు (75) మంగళవారం విశాఖపట్నం లో మరణించారు. వారి ఆశయం మేరకు కార్నియను ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ వారు సేకరించారు. వారి పార్థివ దేహాన్ని ఆంధ్రా మెడికల్ అనాటమీకి వైద్య విద్యార్థులు పరీక్షలు కోసం అప్పగించటం జరిగింది. ఒకనాటి నిరసన కవులు అని పిలువబడే ఒక వర్గంలో ఆయన ఒకరు. అబ్బూరి గోపాలకృష్ణ, భైరవయ్య, కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ తక్కిన నిరసన కవులు. వీరు విప్లవ రచయితల సంఘం కు వ్యతిరేకంగా కవిత్వం చెప్పేవారు. 1946లో జన్మించిన నరసింహారావు విద్యార్థిగా ఉన్నప్పుడు ఆయన రాసిన నిద్ర అనే కథకు కరీంనగర్ నుండి వెలువడే విద్యుల్లత అనే పత్రిక నిర్వహించిన కథల పోటీలో....

మొదటి బహుమతి వచ్చింది. హెచ్ఆర్ఎఫ్ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి విఎస్.కృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు, ఏయూ విశ్రాంత ఆచార్యులు సుదర్శనరావు, సాహితీవేత్త కానేటి మధుసూదన రావు, సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్, బాడీ డోనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాం ప్రభు, జిల్లా అధ్యక్షురాలు కన్యాకుమారి తది తరులు నరసింహారావు భౌతికదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వరి పొలాలను సందర్శించిన అధికారులు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : వరి లో చీడ పీడల నివారణ కోసం వ్యవ సాయ అధికారులు సూచన మేరకు పురుగు తెగుళ్ల మందులను వినియోగించాలని జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి వ్యవసాయ సంచాలకులు కె.శ్రీనివాస్ సూచించారు.

వేములపూడి, అమలా పురం, మెట్టపాలెం వరి పొలాలను క్షేత్ర సందర్శన జరిపారు. ఈ పర్యటనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ వరి లో ఆచరించ వలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్య రక్షణ గురించి రైతలకు వివరించారు..చిరు పొట్ట దశలో పోటాష్ ఎకరాకు 20-25 కేజీ లు తప్పని సరిగా వేయవాలిసిందిగా సూచించారు. వరి పొలాల్లో జింకు లోపం కనిపిస్తుందని ,దీనికి జింక్ సల్ఫేటు 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతలకు సూచించారు విలేజ్ని హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన సాగు బాగు: కలెక్టరు



చీపురుపల్లి : ఉపాధిహామీలో ఉద్యానవన సాగు బాగుందని కలెక్టరు సూర్యకుమారి కితాబి చ్చారు. మంగళవారం కేంద్ర బృంద పర్యటన నేపథ్యంలో చీపురుపల్లి మండలం అల జంగి, విశ్వనాథపురంలో ఉపాధిహామీ పథకంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలను ఆమె పరిశీలిం చారు. మొక్కల నిర్వహణకు ఏడాదికి ఎంత మొత్తం చెల్లిస్తున్నారో రైతు త్రినాథను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 2.40 ఎకరాల్లో సాగవుతున్న కొబ్బరి, ఇతర మొక్కలను పరిశీలించారు. జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, డీపీవో సుభాషిణి, ఉపాధిహామీ పథకం సంచాలకురాలు ఉమాపరమేశ్వరి, తహసీల్దారు సురేష్, ఎంపీడీవో రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

## అమెరికన్ ఇండియా ఫౌండేషన్ సంస్థ వారు

# నవజాత, మాతృ మరణాల రేటును తగ్గించుట కొరకు కృషి




పాడేరు : అమెరికన్ ఇండియా ఫౌండేషన్ సంస్థ వారు గత నాలుగు సంవత్సరాలుగా హుకుంపేట, అనంతగిరి మండలాలలో నవజాత, మాతృ మరణాల రేటును తగ్గించుట కొరకు పని చేస్తున్నారు. ప్రస్తుతం కరోనా మూడవ దశ నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ప్రజల శ్వాసకోస రేటును తెలుసుకొనుట కొరకు ఎనిమిది లక్షల రూపాయల విలువచేసే (800) ఎనిమిది వందల ఆక్సిజన్ పల్స్ మీటర్లు ను అమెరికన్ ఇండియా ఫౌండేషన్ సంస్థ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ పి.కృష్ణ మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ అందజేశారు. పల్స్ ఆక్సిజన్ మీటర్లను గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే ఎఎన్ఎమ్ లకు అందజేసి గ్రామాలలో విహెచ్ఎన్ డి, 108, మెడికల్ క్యాంపు కార్యక్రమాలు వినియోగించ వలసినదిగా స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ పి. కృష్ణ ఐటీడీఏ పీవో ను కోరారు.

గతంలో సంస్థ వారు 25 ఆక్సిజన్ కాన్సట్రేటర్స్, దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణానికి సహాయం అందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్ఓ, కె.లీలాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# థెరిసా కాలనీలో మౌలిక సదుపాయాలు మృగ్యం

## ప్రణాళికా బద్ధంగా సౌకర్యాలను మెరుగు పరుస్తామన్న చైర్పర్సన్ ఆదిలక్ష్మి



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మున్సిపాలిటీలో 11వ వార్డులో తెరిసా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన చాలా దారుణంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం వార్డు పర్యటనలో భాగంగా పలు క్లస్టర్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలన చేశారు. వార్డులో ఉన్న ప్రజలు బయ టకు వచ్చేందుకు రహదారి లేక పోవడం దారుణంగా ఉందన్నారు. మూడు నెలల శానిటేషన్ లేదని స్థానికులు చెప్తున్న విషయంపై ఆమె స్పందిస్తూ సచివాలయం సిబ్బందిని హెచ్చరించారు. ప్రతి నెల వచ్చి అభివృద్ధిని పరిశీలిస్తానని



వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన డస్ట్ బిన్ లు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డ్ లో ఆమెకు ఘన స్వాగతం లభించింది. మహిళలు మంగళ హారతులు పట్టి ఆమెకు సాంప్రదాయ పూర్వకంగా గౌరవించారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సూచనల మేరకే వార్డు పర్యటన చేపడతున్నానని ఆమె అన్నారు. ఓట్లు వేశారా లేదా అనే ఆ విషయాన్ని పక్కన పెట్టి సమస్య ఉన్నచోట పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

వార్డు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం,విజయ్ దంపతులు చిన్న నాయుడు మున్సిపల్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక విధానాలపై పోరాడితేనే మహిళలకు విముక్తి

## విశాఖ నగర 7వ మహాసభ లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి



కంచరపాలెం : మహిళలంతా ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారా నే మహిళలపై నేటి సమాజంలో జరుగుతున్న అన్ని రకాల హింసాత్మక దాడుల నుంచి విముక్తి కలుగుతుందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి ఉద్ఘాటించారు. ఈ మేరకు మంగళవారం విశాఖ నగర ఐద్వా 7వ మహాసభలను నగరంలో ని కంచరపాలెం బొట్ట నరసింగరావు భవన్ లో ఆమె ప్రారంభించారు.. ఈ సందర్భంగా వందల సంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, హింస కు స్వస్తి చెప్పాలని ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లడుతూ మహిళలపై అఘాయిత్యానికి పాల్పడ్డాక దోషులను శిక్షించడం, బాధితులకు పునరావాసం కల్పించడం ఎంత ముఖ్యమో అసలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.. నేడు సమాజాన్ని చుట్టేసి న గంజాయి స్మగ్లింగ్, సెక్స్ వ్యాపారం, ప్రసార మాధ్యమాల్లో వికృత కార్యక్రమాలను ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరోధిస్తే సమాజానికి పట్టిన పీడ వదులుతుందని ఐద్వా భవిస్తుందన్నారు.. నగరాలు, పట్టణాల్లో మహిళలపై వివక్ష కేంద్రంలో బీజేపీ వచ్చాక మరింత గా పెరిగిందని, ఉపాధి వారికి లేకపోవడం, ఒకవేళ వున్నా సరే హీనమైన వేతనాలకు పనిచేస్తున్నారన్నారు.. దీంతో మహిళల బలహీనతలను ఆసరా చేసుకుని మగ అత్యాచారాలు పెరిగి పోతున్నాయని ఆమె అందోళన వ్యక్తం చేశారు.. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక పట్టణ మహిళల ఉపాధి మరింత గా దెబ్బతిందని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు .బిప్రభావతి, నగర అధ్యక్షులు, సత్యవతి, కార్యదర్శి ప్రియాంక ప్రసంగించారు.. అధ్యక్షత వర్గంగా బొత్తా ఈశ్వరమ్మ వ్యవహరించారు.. మహిళల హింసకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తీర్మానం చేశారు. అంతకుముందు ఐద్వా జండా ను ఆవిష్క రించారు. అనంతరం ఇటివలే మరణించిన నాయకులు సత్యవతి, రాజేశ్వరి, గోవిందమ్మ, రమణమ్మ ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి అంజలి ఘటించారు.

## ఆరోగ్యవంతమైన నగరంగా విశాఖ



విశాఖపట్నం : నగరపాలక సంస్థ వారు ఆరోగ్యవంతమైన నగరముగా విశాఖపట్నమును తీర్చిదిద్దుటకు మరియు డెంగ్యూ, మలేరియ వంటి విష జ్వరముల రహిత నగర ముగా తీర్చిదిద్దుటకు నగర మునందు నిర్మా ణములో ఉన్న భవనములు /అపార్ట్ మెంట్లు/ ఖాళీ స్థలములను పరిశుభ్రం గా ఉంచుటకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా, విశాఖ నగర ప్రజలకు ఈ క్రింది విధముగా తెలియ జేయడం జరిగినది. విశాఖ నగరము నందు భవంతులు నిర్మించు చున్న బిల్డర్లకు/ఇంటి యజమానులు వారి వారి నిర్మాణములు జరుగు చున్న ప్రదేశములలో నీటినిల్వ లు వుండిన యెడల తక్షణమే వాటిని తొలగించి పరిశుభ్రముగా ఉంచ వలెయునని తెలియ జేయడమైనది.

# 21వ వార్డులో వ్యాక్సినేషన్ కార్యక్రమం



కంచరపాలెం : జీవీఎంసీ 21వ వార్డు చినవాల్తేర్ లో ఉన్న సచివాలయంలో మంగళవారం వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ వ్యాక్సినేషన్ తోనే కరోన నియంత్రణ సాధ్యమని అన్నారు. వ్యాక్సిన్ పై అపోహలు విడిచిపెట్టి ప్రతిఒక్కరూ వ్యాక్సినేషన్ వేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వెల్ఫర్ సెక్రటరీ అహమ్మద్, శానిటేషన్ సెక్రటరీ ఆర్ నారాయణ రావు, ఏమినిటీస్ సెక్రటరీ బాబురావు, సచివాలయ వాలంటిర్లు పద్మరమ, నూర్జహాన్, సత్యవతి, కృష్ణవేణి, లావణ్య, నసీమ, ఆశా వర్కర్లు పూజిత, నర్సులు సుమలత, తది తరులు పాల్గొన్నారు.

# మేజర్ పోర్టుల ఆస్థుల అమ్మకాన్ని ప్రతిఘటించండి

## విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మసేన్

విశాఖపట్నం : నేషనల్ మోనటైజేషన్ పైప్ లైన్ కింద దేశంలోని ప్రధాన పోర్టుల ఆస్థులను కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగానే మోనటైజేషన్ పేరుతో తాజా ఉత్తర్వులు జారిచేసిందని దీనిని ప్రతిఘటీంచాల్సిన సమయం ఆసన్నమైందని విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి బిసిహెచ్ మసేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో మంగళ వారం ముఖ్య నేతల సమావేశం యూనియన్ అధ్యక్షులు బి పి వి శంకరన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మసేన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ సరళీకృత ఆర్థిక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి చర్యలు చేపట్టిందని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని తొమ్మిది మేజర్ పోర్టులలో 31 ప్రాజెక్టుల కింద రూ.14483 కోట్ల రూపాయల ఆస్థులను ప్రైవేటువారికి అప్పజెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయాని ఫలితంగా పోర్టుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పోర్టు ఆస్థులను లేకుండా చేయడమే లక్షంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. పోర్టు అథారిటీ చట్టం వలన సర్వీస్ పోర్టుల నుండి ల్యాండ్ లార్డు పోర్టులుగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్టులో 4 ప్రాజెక్టుల మోనటైజేషన్ ద్వారా 738 కోట్లు సమకూర్చుకోవాలని చూస్తోందని దీనిని అడ్డు కోవాలని కోరారు. కార్మికుల వేతన సవరణ అగ్రి మెంట్ 2021 డిసెంబర్ కి ముగియనున్న సంద ర్భంలో ఈ నెల 3 నుంచి 5 వరకు టుటికోరిన్ పోర్టులో మేజర్ పోర్ట్ అండ్ డాక్ పెడరేషన్ ల సమావేశం జరిగిందని సమావేశంలో ప్రధానంగా కార్మికుల సంక్షేమం, జీతాలు,నూతన అగ్రి మెంట్ కోసం చర్చించి అన్ని వివరాలను ఆమోదించికోవడం జరిగిందని మసేన్ అన్నారు.

# బహ్రెయిన్ వలసదారులు కోసం సీఎం లేఖ

## రాష్ట్ర పశుసంవర్ధక,పాడిపరిశ్రమాభివృద్ధి, మత్సశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస : బహ్రెయిన్ లో చిక్కుకున్న తెలుగు వారిని వెనక్కి రప్పించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం పట్ల మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్రకు చెందిన సుమారు 400 మంది వలసదారులను వెనక్కు రప్పించేందుకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. బహ్రాయిన్ లోని ఒక ప్రైవేట్ ఆయిల్ కంపెనీలో పనిచేస్తున్న రాష్ట్రానికి చెందిన సుమారు 1500 మంది తెలుగువారు అక్కడ పరిశ్రమలో ప్రమాదం కారణంగా గ్యాస్ లీకేజీతో తీవ్ర భయాందోళనతో ఉన్నారని, వారిని వెనక్కి రప్పించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళంలోని వీరి కుటుంబాలు ఆందోళనతో తనను సంప్రదించిన విషయాన్ని వివరించారు. దీనిపై సీఎం వెంటనే స్పందించి కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జయశంకర్ కి లేఖ రాశారు.

వారిని వెనక్కి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో సీఎం కోరారు. సమస్య పట్ల వెంటనే స్పందించి వలసదారులను వెనక్కు రప్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ కి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రైతులను రుణగ్రస్తులను చేసింది రాష్ట్ర ప్రభుత్వమే

## - సీపీఎం నాయకుడు డి.వెంకన్న ఆరోపణ

దేవరాపల్లి : జిల్లాలోని చెరుకు రైతులను రుణగ్రస్తులను చేసింది రాష్ట్ర ప్రభుత్వమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు మంగళవారం అయిన ఒక ప్రకటన విడుదల చేసారు. గత ఏడాది రైతులు వరి, చెరకు పంటలుపై పెట్టిన పెట్టుబడులు,తీర్చలేక అప్పులకు వడ్డీలు,కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులకు సకాలంలో భకాయిలు చెల్లించ వలసింది పోయి అక్టోబర్ నెల మొదటి వారం లో రైతులకు పూర్తిస్థాయిలో భకాయిలు చెల్లిస్తామని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది మరల చెరుకు వరి పంటలు పై పెట్టుబడులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులు కాళ్ళు పట్టుకొని రైతులు అప్పులు తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకు రైతులు పట్ల ప్రభుత్వనికీ చులకన బావన తగదని దీనికి రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కోవలసి వస్తుందని వెంకన్న అగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు స్కీములు కోసం వేల కోట్లు అప్పులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టె రైతులు ఉసురు పెట్టడం తగదన్నారు. బకాయిలు చెల్లింపులో ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితి మునుపు ఎన్నడు లేదన్నారు. విశాఖ జిల్లాలోని గోవాడ (చోడవరం) తాండవ ఏటీకొప్పాక కొన ఊపిరి తో కొట్టిమిట్టడుతుందని అన్నారు. సహర రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం పూనుకుంటుందని తెలిపారు. ఫ్యాక్టరీ పరిదిలో ప్రతి పక్షంలో ఉన్న ప్రస్తుతం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సహకార రంగాన్ని రక్షిస్తామని రైతు కార్మికులను ఆదుకుంటామని ప్రజాఉద్యమాలు నడిపి రైతులకు మాయ మాటలుచేప్పి ఆదికారంలోకి రాగానే రైతులను, కార్మికులను,రుణగ్రస్తులను చేసిందని తెలిపారు. గోవాడ ఫ్యాక్టరీ రైతులకు ఏప్రిల్,మే నెలల్లో చెరకు వేసిన రైతులకు 49 కోట్లు భకాయిలు చెల్లించవలసి ఉండగా,ఏటికొప్పాక ఫ్యాక్టరీ 9 కోట్లు తాండవ ఫ్యాక్టరీ 21,69 కోట్లు భకాయిలు చేల్లించవలసి ఉందని అన్నారు. చెరుకు రైతులు ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన పదిహేను రోజుల్లో బకాయిలు చెల్లించాలని నిభందనలు ఉన్న రైతులు పట్ల యాజమాన్యాలు నీర్లక్షం చేస్తున్నారని అటువంటి యాజమాన్యాలుపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కార్మికులు పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు. నేలలు తరబడి వేతన భకాయిలు చెల్లించకుండా పోవడంతో అప్పులు చేసుకుని తినవలసిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. చెరుకు రైతులు చెరుకు పంట వేసిన మొదలు నుండి ఫ్యాక్టరీ కి చెరుకు వెసెంత వరకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టవలసి వస్తుందని అప్పులు పుట్టక ప్రవేటు వ్యాపారులు వద్ద ఆప్పులు చేయటం పుస్తులు తాడులు బ్యాంకుల్లో తాకాట్టు పెట్టు కోవలసిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పుడు రైతులకు చెల్లించ వలసిన భకాయిలు చెల్లించక పోవడంతో వడ్డీలు పెరిగి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మరల ఈ ఏడాది కూడా పెట్టుబడులకు అప్పులు చెయ్యవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్యాక్టరి పరి ధిలో లక్షలాది బస్తాలు పంచదార నిల్వలు ఉన్న అమ్ముడుపోవటం లెదన్నారు. కరోనా వైరస్ వలన ఏ పంటలు పండించిన రైతులు అమ్ము కోలేని రైతులు ఫ్యాక్టరీ పరిధిలో వేలాది మంది చెరుకు రైతులు బకాయిలు చెల్లింపులు జరగక కష్ట కాలంలో ఉన్నారని తెలిపారు. వీరిని ఆదుకోవలసిన పాలక పక్షం మొద్దు నిద్ర లో ఉన్నారని అన్నారు. వెంటనే చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలని రైతులను రుణ విముక్తులను చెయాలని వెంకన్న డిమాండ్ చేశారు.



# ఈ నెల 17న ఆహా లో

## 'ఇచ్చట వాహనాలు నిలుపరాదు' విడుదల

విశాఖపట్నం : ఇప్పటికే థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను అలరిస్తున్న "ఇచ్చట వాహనాలు నిలువ రాదు" సినిమా ఈ నెల 17 వ తేదీన ఆహా ఓ టీ టీ ద్వారా విడులవుతుందని హీరో సుశాంత్ తెలిపారు. నగరంలో ఓ హెటల్లో జరిగిన మీడియా సమావేశంలో హీరో సుశాంత్ మాట్లాడుతూ సినిమా ఇప్పటికే ఎంతోమంది ప్రేక్షకులను ఆకట్టుకుంది అన్నారు. తన సినిమాలలో ఇది బెస్ట్ చిత్రం గా నిలిచింది. ఇప్పుడు ఆహా ఓటీటీ ద్వారా అందరికీ చేరువవుతున్నారు. ఈ చిత్రంలోని అరుణ్ పాత్ర పక్కింటి అబ్బాయిలా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అద్భుతమైన కథను అందించినందుకు దర్శకుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రం ఒక సస్పెన్స్-రొమాంటిక్-డ్రామా గా హిట్ అవ్వడం తో పాటు తన నటనకు మంచి మార్కులు వచ్చాయి అన్నారు. కుటుంబ సమేతంగా,స్నేహితులతో కలిసి చూడగలిగే సినిమా అని సుశాంత్ తెలిపారు. విశాఖ సీతమ్మధార లో తన మేనత్త ఇంటికి తరచూ వచ్చే వాడిని అన్నారు. విశాఖ అంటే చాలా ఇష్టం. ఇక్కడ కు వస్తే గొప్ప ఫీల్ కలుగుతుంది అన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ తన మొదటి సినిమా ఎంతో మందిని ఆకట్టుకుందని తెలిపారు. డెంటల్ డాక్టర్ వృతి నుంచి సినిమా హీరోయిన్ గా పరిచయం చేసిన చిత్ర నిర్మాతలకు, దర్శకునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో చేరువ అయ్యాను అన్నారు. దర్శకుడు ఎస్ దర్శన్ మాట్లాడుతూ నిజ జీవితంలో తన స్నేహితులు ఎదుర్కొన్న కొన్ని యదార్ధ సంఘటనల ఆధారంగా కథను తయారు చేసినట్లు తెలిపారు. ఇచ్చట వాహనాలు నిలుపరాదు అన్న అంశం ఆధారంగా మొత్తం చిత్రం నడుస్తుంది. సుశాంత్ ఈ ప్రాజెక్ట్ కోసం ఇతర ప్రాజెక్ట్లను వదులుకొన్నారని తెలిపారు. ఆహా ఓటీటీ ప్లాట్ఫామ్ ద్వారా సినిమా ప్రియు లందరికీ ఈ సినిమా దగ్గరవుతుందన్నారు.

ఈ చిత్రం కు విజయం చేకూర్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ఏ1 స్టూడియోస్ మరియు శాస్త్రా మూవీస్ బ్యానర్.పై నిర్మించిన ఈ చిత్రానికి ఎస్ దర్శన్ రచన మరియు దర్శకత్వం వహించారు. నిర్మా తలు గా రవిశంకర్ శాస్త్రి, ఏక్తా శాస్త్రి, మరియు హరీష్ కోయలగుండ్ల వ్యవహరించారు.

# బాల గణేశుడు కి విశేష పూజలు

## - స్వామి ఆశీస్సులతో కరోనా తగ్గు ముఖం పట్టాలని మేయర్ ఆకాంక్ష



అక్కయ్యపాలెం : దొండపర్తి ,ఎరుకమాంబ అమ్మ వారి వీధి లో బాల గణేష్ సేవా సమితి యేర్పాటు చేసిన గణేశుడికి మంగళవారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు .నగర మేయర్ హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా,పేదల వైద్యుడు డాక్టర్ కాండ్రేగుల రామ్ కుమార్, అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు లు గౌరవ అతిథిలుగా పాల్గొని గణేశుడునీ దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమంలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో కరోనా మరింత తగ్గుముఖం పట్టాలనీ ఆకాంక్షించారు.. నగం ప్రజలందరూ మెరుగైన జీవనం సాగించే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు,,, గౌరవ అతిథిగా హాజరైన గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వినాయకుడు ఆది దేవుడనీ.. ప్రథమ పూజితుడనీ .. కాబట్టి ప్రతి ఒక్కరు స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

శ్రీ బాల గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమంలో, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేయర్ తో పాటు వీరంతా వినాయ కుని దర్శించుకుని. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అసోసియేషన్ ప్రతినిధులు రాజ శేఖర్ రెడ్డి.. అప్పలరెడ్డి.. సురేష్ రెడ్డి.. చిలకమ్మ. జయ లక్ష్మీ.. సత్య నారాయణ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాల అభివృద్ధిలో సచివాలయ సిబ్బంది కీలకం - మంత్రి అవంతి



మధురవాడ : ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా వార్డ్ సచివాలయ సిబ్బంది పని చెయ్యాలని, ఎవ్వరి ప్రోలాభాలకు లొంగకుండా అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మంగళవారం జోన్ 2 పరిధి 6 వ వార్డ్ లో స్థానిక పీఎంపాలెం లో గల అవంతి ఫంక్షన్ హాల్లో 5,6,7,8 వార్డుల సచివాలయ సిబ్బందితో, ఇతర అధికారాలతో రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తుంశెట్టి శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ. సానిటేసన్,మంచి నీటిపై, వీడి దీపాలు పై అందిన పిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ భూములు ను ఎవరు ఖబ్జా చేసిన ఉపేక్షించేది లేదనీ అన్నారు . వారం లో ఒక రోజు వార్డులో తిరిగి సమస్యలు తెలుసుకుని పరిక్షించే దిశగా అడుగులు వేయా లని అధికారులకు ఆదేశించారు. నాయకులు కూడా సచివాలయంలు ను సందర్శించాలని,ఎవరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసిన తన దృష్టికి తీసుకు వస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటు నామన్నారు. 100 గజాల స్థలంలోపు ఎవరైనా ఇల్లు నిర్మించు కుంటే వారిని ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు, అన్ని వర్గాల ప్రజలను సంతోషంగా ఉంచలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ధ్యేయం మని తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అలాగే మహిళలకు ప్రధాన పాత్ర వైఎస్సార్సీపీ పార్టీ ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో గ్రంధాలయం, కమ్యూనిటీ హాళ్లు వంటివి నిర్మించి మధురవాడను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో 6 వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మి ప్రియాంక, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, రీరల్ డిప్యూటీ తాసీల్దార్ కిరణ్ కుమార్, పట్టణ విభాగ అధికారి భాస్కర్ రావు, టిపిఓ లు, శానిటరీ ఇన్స్పెక్టర్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లీజు దుకాణాలను సందర్శించిన ప్రత్యేక కమిటీ



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెందిన వాణిజ్య సముదాయాలలో ఉన్న దుకాణాలను కమిటీ చైర్మన్ బాణాల శ్రీనివాస రావు నేతృత్వంలో పార్టీల ఫోర్ లీడర్లతో కూడిన కమిటీ మంగళవారం సీతమ్మ దార వాణిజ్య సముదాయం, పాండు రంగాపురం వాణిజ్య సముదాయం, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సము దాయం, వివేకానంద కళ్యాణ మండ పం, ఫ్రూట్ మార్కెట్లను సందర్శించి గుత్తేదారు నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలను మూడు సంవత్సరాలకు గుత్తెం తీసు కొని, గుత్తె కాలం పూర్తి అయిననూ, అద్దె చెల్లించకుండా నిర్వహించికొనుచూ, పునరుద్దరణ చేసుకోనం దున దుకాణాలను కమిషనర్ ఆదేశాలతో సీజ్ చేయడం జరిగినది. దుకాణాదారులు పునరుద్దరణ చేయమనగా, ఆ దుకాణాలను పరిశీలనార్థము ప్రత్యేక కమిటీని వేయడం జరిగింది. సదరు కమిటీ, నేడు దుకాణాలను సందర్శించి, గుత్తేదారులు నుండి పూర్తి వివరాలను సేకరించిరి. తుది నివేదికను స్థాయి సంఘానికి సమర్పిస్తామని కమిటీ చైర్మన్ బాణాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ ఫోర్ లీడర్ పల్లా శ్రీనివాస రావు, సిపిఐ లీడర్ డాక్టర్ బొడ్డు గంగా రావు, స్థాయి సంఘాల సభ్యులు మొల్లి లక్ష్మీ, ముమ్మాన దేముడు, డి.సి.ఆర్ నల్లనయ్య, సంబంధిత జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.



**ఇటీవల కాలంలో ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరిండెంట్ గా నియమితులైన డాక్టర్ అట్టాడ తారకేశ్వర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం తో అభినందనలు తెలిపిన ఎన్జీవో నాయకులు కె.ఈశ్వరరావు, నారాయణ రావు, బెందాళం బాలకృష్ణ బాబు, ఉమా తదితరులు.**

# జగనన్న కాలనీల గృహ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలి

- గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించిన మంత్రి
- లబ్ధిదారులకు గృహనిర్మాణ బిల్లులు సకాలంలో చెల్లించండి
- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు




పలాస : నియోజకవర్గంలో పేదలకు అందించిన జగనన్న కాలనీల గృహ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి అధికారులకు సూచించారు. మంగళవారం జిఎంఇలోని మంత్రి కార్యా లయంలో గృహ నిర్మాణ శాఖ అధికాలతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. పేద ప్రజలకు ఉండ టానికి నీడను అందిం చాలని ఇళ్లు లేని కుటుంబం ఉండకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ప్రస్తుతం నియోజకవర్గంలో మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల తోపాటు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు మంజూరు అయిన ఇళ్ళ నిర్మాణాలపై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆరా తీశారు.

# అత్యంత అరుదైన నొకార్డియా ఇన్ఫెక్షన్‌కు విశాఖపట్నం కిమ్స్‌లో చికిత్స

- పది లక్షల జనాభాలో ఒకరికే వచ్చే అరుదైన సమస్య
- ఏడాది పాటు యాంటీబయాటిక్స్‌తో చికిత్స అవసరం
- ఇన్ఫెక్షన్ మళ్లీ మళ్లీ వచ్చేందుకూ అవకాశం



విశాఖపట్నం: కొవిడ్-19 అనేక జీవితాలను అతలాకుతలం చేసింది. దానికి చికిత్స పొందే సమయంతో పాటు, ఆ తర్వాత కూడా పలు రకాల సమస్యలు తలెత్తుతున్నాయి. మ్యూకర్ మైకోసిస్ (బ్లాక్ ఫంగస్) లాంటివాటితో పాటు, ఇప్పటివరకు వైద్యచరిత్రలోనే అత్యంత అరుదుగా సంభవించే కొన్ని రకాల ఇన్ఫెక్షన్లూ వస్తున్నాయి. ఇలాంటి ఒక రకం ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరాలజిస్టు డాక్టర్ సీహెచ్ విజయ్, కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ ఓంకారేశ్వర్ చికిత్స చేసి కొత్త జీవితాన్ని అందించారు. ఆ ఇన్ఫెక్షన్ తీరు, చికిత్స విధానం తదితర వివరాలను వారు తెలిపారు. “విశాఖ జిల్లా నర్సీపట్నం మండలంలో మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన కన్నతల్లి (60) తలనొప్పి, ఫిట్స్, కంటిచూపు తగ్గడంతో పాటు కోమాలోకి వెళ్లిపోయిన పరిస్థితిలో విశాఖపట్నంలోని కిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. ముందుగా చికిత్స చేయడంతో కోమా నుంచి బయటకు వచ్చారు. తర్వాత ఎంఆర్ఐ స్కాన్ చేయగా, మెదడులో కణితి ఉందని తేలింది. దాంతో లివిశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రిలోని కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ ఓంకారేశ్వర్‌లి ఆధ్వర్యంలో శస్త్రచికిత్స చేసి, కణితిని బయటకు తీసి కల్చర్‌కు పంపగా, అది అత్యంత అరుదైన నొకార్డియా అనే ఇన్ఫెక్షన్ అని తేలింది. మట్టిలోను, నీళ్లలోను ఉండే బ్యాక్టీరియా వల్ల ఇది వస్తుంది. సాధారణంగా ఇది ఊపిరితిత్తులు, మెదడు, చర్మం మీద ప్రభావం చూపిస్తుంది. రోగనిరోధక శక్తి బాగా తక్కువగా ఉండి, ఇన్ఫెక్షన్లను ఎదుర్కోలేనివాళ్లలో ఇది కనిపిస్తుంది. అందుకే కేన్సర్, హెచ్ఐవీ లాంటి సమస్యలు ఉన్నవారిలో ఇంతకుముందు నొకార్డియా వచ్చేది. ఇప్పుడు కొవిడ్-19 వల్ల కూడా రోగనిరోధక శక్తి బాగా తగ్గిపోవడంతో తొలిసారిగా ఈ తరహా సమస్య బయటపడింది. సాధారణ ఇన్ఫెక్షన్లకు మూడు వారాలు యాంటీబయాటిక్స్ వాడితే నయమైపోతాయి. కానీ దీనికి ఏడాది పాటు వాడాలి. దానికితోడు మొదటి ఆరు వారాల్లో ఇన్ఫెక్షన్ మళ్లీ వచ్చే అవకాశాలూ చాలా ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఆ సమయంలో ఇంట్రావీనస్ (ఐవీ) యాంటీబయాటిక్స్ ఇస్తూ, జాగ్రత్తగా పరిశీలించాలి. కన్నతల్లికి మొదటి 15 రోజులు ఆసుపత్రిలోను, తర్వాత మిగిలిన కాలం ఇంటివద్ద ఉంచి ఐవీ యాంటీబయాటిక్స్ ఇచ్చారు. ఆరువారాల చికిత్స పూర్తయిన తర్వాత మళ్లీ ఎంఆర్ఐ స్కాన్ చేయగా, ఇన్ఫెక్షన్ పూర్తిగా నయమైనట్లు తెలిసింది.” అయినా, ప్రతి రెండు నెలలకు ఒకసారి చూపించుకోవాలని, ఏడాదిపాటు యాంటీబయాటిక్స్ మాత్రలు మానకుండా వాడాలని ఆమెకు డాక్టర్ సీహెచ్ విజయ్ సూచించారు.

**పది లక్షల్లో ఒకరికే..... :**

సాధారణంగా పది లక్షల జనాభాలో ఒకరికి ఇలాంటివి వస్తాయని, ఇంతకుముందు వేరే రాష్ట్రంలో 2014లో ఒక రోగికి నొకార్డియా వచ్చిందని డాక్టర్ విజయ్ తెలిపారు. కొవిడ్ అనంతరం నొకార్డియా రావడం మాత్రం దాదాపుగా ఇదే మొదటి కేసు అన్నారు. అత్యంత అరుదైన ఇన్ఫెక్షన్ కావడంతో పాటు, దీనికి చికిత్స చేయడం కూడా చాలా సంక్లిష్టమైన విషయమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా తనను ఈ అరుదైన సమస్య నుంచి కోలుకునేలా చేసిన 'డాక్టర్ విజయ్‌కి, డాక్టర్ ఓంకారేశ్వర్' కి కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యానికి కన్నతల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

## పలువురు కార్పొరేషన్ డైరెక్టర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని శివాజిపాలెంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిం చిన కార్పొరేషన్ డైరెక్టర్లు బోణి శివరామ కృష్ణ (ఏపీ ఫోక్ అండ్ క్రియేటివిటీ డైరెక్టర్), శ్యామ్ రెడ్డి (రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్), పైడి రత్నాకర్ (ఏపీ ఇండస్ట్రియల్ అభి వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్), ఎజ్జల రాజకుమారి ప్రేమ్ బాబు (ఏపీ లెదర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్)లు కలిశారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైడే పాటించటం ద్వారా సీజన్ వ్యాధులను ఎదుర్కోవచ్చు



కంచరపాలెం : డ్రైడే పాటించటం ద్వార సీజన్ వ్యాధులను ఎదుర్కోవచ్చని జీవీఎంసీ యూజీడీ పి.డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 51 వ వార్డు పరిధి గాంధి నగర్ మరియు మహత్ కాలనీలలో వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ, యూజీడీ పి.డి శ్రీనివాస్ మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా యూజీడీ పి.డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంట్లో లేక పరిశర ప్రాంతల్లో నీరు నిల్వ ఉంచడం వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశముందన్నారు. ప్రతీ ఒక్కరూ సచివాలయం ,జివిఎంసి సిబ్బందికి సహకరించి వారి సూచన లను పాటించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సి.ఓ శ్రీరామ్ జివిఎంసి అధికారులు, మలేరియా సిబ్బంది , సచివాలయం సిబ్బంది మరియు మెట్ట దమయంతి,పప్పల లక్ష్మణ్ రావ్, రత్నం, సాధు, శ్యామ్, రాణి, అప్పారావ్, బాను,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు న్యాయం

విజయనగరం : కురుపాం, జియ్యమ్మ వలస, కొమరాడ, గరుగుబిల్లి మండ లాల్లో మొక్కజొన్న రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించాలని సీపీఎం నాయకుడు కొల్లి సాంబమూర్తి డిమాండు చేశారు. ఈ మేరకు ఐటీడీఏ ఏపీవో సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. పంట తీసుకున్న సమయంలో 15 రోజుల్లో చెల్లింపులు చేస్తామని ప్రకటించి, ఇప్పటివరకు చెల్లించలేదని ఫిర్యాదు చేశారు. మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని వ్యవసాయాధికారి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

# పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలి



విశాఖపట్నం : వైయస్సార్ జగనన్న గృహ నిర్మాణాలు అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి గృహ నిర్మాణ పనులపై వారంతపు సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలు, లేఅవుట్లు కు సంబంధించి గ్రౌండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇసుక కొరత ఉంటున్నదని దానిని అధిగమించటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవోలు గృహ నిర్మాణ పనులలో బాధ్యత వహించాలని ఎల్లవేళల పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. కొన్ని మండలాల్లో జీరో గ్రౌండింగ్ లేఅవుట్ లున్నాయని వాటిలో గ్రౌండింగ్ పనులను మొదలు పెట్టాలన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి ఎం జి ఎన్ ఆర్ఈ జి ఎస్ ఫండ్స్ ద్వారా వేగవంతంగా పనులనుచేయాలన్నారు.గ్రామ పంచాయత్, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్స్ ను బలహీన వర్గాల ఇళ్ల నిర్మాణాలకు ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. వాటికి సంబంధించిన ఎస్టిమేట్స్ ను తయారు చేసి నివేదికను వెంటనే పంపించాల్సిందిగా ఆదేశించారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు ఇతర లేఅవుట్ లలో ఉన్నా కూడా సంబంధిత నివేదికను తయారుచేసి రెండు రోజుల్లో పంపిస్తే నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జీరో గ్రౌండింగ్ లేఔట్లకు సంబంధించి వచ్చే మీటింగ్ నాటికి కొంత పురోగతి కనిపించాలన్నారు. లేఅవుట్లలో భూముల చదును కు సంబంధించి పనులను వేగవంతం చేయాలన్నారు. కొన్ని మండలాలలో పనులు పూర్ పెర్ఫార్మెన్స్ గా ఉందనీ,కాబట్టి అలసత్వం వహించవద్దన్నారు. పి ఎం ఏ వై వైయస్సార్ గృహ సముదాయాలకు మ్యాపింగ్ చేసి పనులను మొదలు పెట్టాలన్నారు. లేఅవుట్ లలో ఇంకా జియో ట్యాగింగ్ చేయని వాటికి వెంటనే చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన గైడ్లైన్స్ ప్రకారం 500 పైబడి లబ్ధిదారులు ఉన్న పెద్ద లేఅవుట్లలో వర్కర్ల కొరకు షెడ్డు నిర్మించాల్సి ఉంటుందనీ, సంబంధిత నిధులను మంజూరు చేయడం జరుగుతుందని దాని నిర్మాణం పై కూడా దృష్టి పెట్టాలన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న లేఅవుట్లు, గృహ నిర్మాణాలలో నిరంతరం నీటి సరఫరా, విద్యుత్తు సౌకర్యం, ఏర్పాటు చేయాలని ఇసుక, సిమెంటు ,ఐరన్ అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ సమావేశం లో జాయింట్ కలక్టర్ హౌసింగ్ కల్పనా కుమారి, పీ డి హౌసింగ్ శ్రీనివాస రావు, జెడ్ పీ సి ఈ వో నాగార్జున, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఈ రవి కుమార్, పీ ఆర్, ట్రాన్స్ కో, మైన్స్ తదితర శాఖ ల అధికారులు హాజరయ్యారు.

## ఈ వేగం కొనసాగితే.. డిసెంబర్ నాటికి 43% మందికి టీకా..!

దిల్లీ: దేశంలో కొవిడ్ వ్యాక్సినేషన్ వేగంగా కొనసాగుతోంది. జనవరిలో ప్రారంభమైన టీకా కార్యక్రమం కింద ఇప్పటివరకు 75 కోట్లకు పైగా టీకా డోసులు పంపిణీ అయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఇదే వేగంతో పంపిణీ కొనసాగితే.. డిసెంబర్ నాటికి దేశ జనాభాలో 43 శాతం మందికి టీకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. 75 కోట్ల మైలురాయిని చేరుకోవడంపై మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. 'భారత్‌కు నా అభినందనలు! ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ టీకా పంపిణీలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంలో.. దేశంలో 75 కోట్లకు పైగా టీకా డోసులు పంపిణీ అయ్యాయి' అని మాండవీయ ట్వీట్ చేశారు. మూడోముప్పు ఆందోళనల మధ్య కరోనాను ఎదుర్కోవాలంటే డిసెంబర్ నాటికి 60 శాతం దేశ జనాభాకు రెండు డోసులు అందాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సీజనల్ వ్యాధులపై డైలీ రిపోర్టు ఇవ్వండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన



విశాఖపట్నం - సీజనల్ వ్యాధులు పై ప్రతి రోజూ రిపోర్ట్ ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆమె ఛాంబర్లో ఉన్నతాధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభాగాల వారీగా ప్రతి రోజూ సీజనల్ వ్యాధులపై తనిఖీ నిర్వహించిన రిపోర్టును అందించాలని ఆదేశించారు. నగరంలో మలేరియా, డెంగ్యూ వ్యాప్తి తగ్గించడానికి అందరు అధికారులు వారి వారి విధులలో పూర్తిస్థాయిలో పనిచేయాలని, ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. పెద్ద కాలువలు, డ్రైన్ ల లో పూడికను తీసి, మురుగునీరు నిల్వలేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను స్థల యజమానులుచేత తొలగించేలా చేయాలని, వారు స్పందించకపోతే మూడు సార్లు నోటీసులు ఇవ్వాలని, అప్పటికీ పిచ్చిమొక్కలు తొలగించని యడల, భారీ స్థాయిలో అపరాధ రుసుము, లేదా స్థలాన్ని జప్తు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వారంలో రెండు రోజులు ప్రతి మంగళవారం, శుక్రవారం "డ్రై డే" పాటించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుకు ప్రతి రోజూ ర్యాలీలు విధిగా నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి)ను ఆదేశించారు. రోడ్లను, కాలువలను శుభ్రం చేయించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, డోర్ టు డోర్ చెత్తను ప్రతిరోజు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులపై అతికించిన స్టిక్కర్లను గ్రూప్ హౌస్ లో ఎన్ని ఇల్లులు ఉంటే, అన్ని ఇళ్లకు స్టిక్కర్లు అతికించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి సందర్శిస్తున్నట్లు సిబ్బంది సంతకంతో పాటు, ఇంటిలోని వారి సంతకం కూడా స్టిక్కర్ పై ఉండాలని సచివాలయం పరిధిలోని కార్యదర్శులను, వలంటీర్లను మంగళవారం ఒక గ్రూపు, శుక్రవారం ఒక గ్రూపు ప్రతి ఇంటికి వెళ్లి, జ్వర పీడితులను గుర్తించాలని, వార్డులో స్ప్రేయింగ్, ఫాగింగ్ ప్రతిరోజూ చేయించాలని, పెద్ద పెద్ద కాలువాలు, ఎక్కువగా నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలలో బెల్ మిషన్ ను ఉపయోగించి స్ప్రేయింగ్ చేయించాలని, ముఖ్యంగా డెంగ్యూ కేసులు పెరగకుండా వాటిని వీలైనంత వరకు అదుపులో ఉండేలా చూడాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు, సిటీ ప్లానర్ విద్యుల్లత, జాయింట్ డైరెక్టర్(అమృత్) విజయ భారతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) వై. శ్రీనివాసరావు, బయోలజిస్ట్ డాక్టర్ దొర, పర్యవేక్షక ఇంజినీర్లు కె.వి.ఎన్.రవి, శివప్రసాద రాజు, గణేష్ బాబు, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్, ఫార్మసీలో టాప్ టెన్ ర్యాంకర్లు




అమరావతి: ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇది వరకే ఇంజనీరింగ్ ఫలితాలు విడుదల కాగా.. ఇవాళ అగ్రికల్చర్, ఫార్మసీ ఫలితాలను విద్యాశాఖ మంత్రి వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన చందం విష్ణు వివేక్‌కు మొదటి ర్యాంకు, అనంతపురానికి చెందిన శ్రీనివాస కార్తికేయకు రెండో ర్యాంకు, హనుమకొండకు చెందిన బొల్లినేని విశ్వాస్‌రావుకు మూడో ర్యాంకు, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన గజ్జల సమీహనరెడ్డి నాలుగు, ప్రగతి నగర్‌కు చెందిన కాసా లహరికి ఐదో ర్యాంకు కైవసం చేసుకున్నారు.

గుంటూరుకు చెందిన కాశీందుల చైతన్య కృష్ణ ఆరో ర్యాంకు, ఏడో ర్యాంకును గుంటూరులోని గోరంట్లకు చెందిన నూతలపాటి దివ్య, ఎనిమిదో ర్యాంకును సిద్దిపేట జిల్లాకు చెందిన కల్యాణం రాహుల్ సిద్ధార్థ్, తొమ్మిదో ర్యాంకును నల్గొండకు చెందిన తడిసిన సాయి రెడ్డి, పదో ర్యాంకును గుంటూరుకు చెందిన గద్దె విదీప్ సొంతం చేసుకున్నారు. జిల్లాల వారీగా టాప్ టెన్ ర్యాంకర్ల వివరాలను కూడా వెల్లడించారు.

# రోడ్ల ఆక్రమణలు తొలగించండి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : రోడ్ల ఆక్రమణలను తొలగించాలని మహా విశాఖపట్నం నగరాపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె 6వ జోన్ 66 వార్డు పరిధిలోని కణితి మార్కెట్ రోడ్డును జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన, కార్పొరేటర్ ఇమ్రాన్ మహమ్మద్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కణితి మార్కెట్ 60 అడుగుల రోడ్డు ఉండాలని, ప్రస్తుతం వ్యాపారస్తులు రోడ్డు మీద వ్యాపారాలు చేస్తూ రోడ్డును కొంతభాగం ఆక్రమించుకుంటున్నారని, వెంటనే ఆక్రమణలు తొలగించి, రోడ్డుకు రెండు వైపులా కాలువలు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మార్కెట్లో మౌలిక వసతులు కల్పించాలని, మార్కెట్లో శానిటేషన్ సరిగా జరగడం లేదని చెత్త అధికంగా కనిపిస్తోందని వెంటనే శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఫ్రూట్ మార్కెట్ రోడ్డు ప్రక్కన 20 ఆడుగల రోడ్డు ఆక్రమణకు గురైందని, అడ్డంకులను తొలగించి, ప్రధాన రహదారి అనుసంధానం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఇందిరా నగర్ కాలనీలోని కమ్యునిటీ హాల్ నందు మండల ప్రజా పరిషత్ పాఠశాల నిర్వహిస్తున్నారని, దానికి మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలో ఎలెక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ఉందని, దానిని తొలగించాలని స్థానికులు తెలపగా, పి.డి.(ఐ.సి.డి.సి) వారితో మాట్లాడి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇపిడిసిఎల్ వారితో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ను మరో చోటుకి మార్పు చేయించమని కార్యనిర్వాహక ఇంజనీర్(ఎలక్ట్రికల్) తెలిపారు. ఇందిరా కాలనీలో వీధి లైట్లు సరిగా వెళ్లడం లేదని ఫిర్యాదులు రాగా, అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలని కార్యనిర్వాహక ఇంజనీర్(ఎలక్ట్రికల్) వారిని ఆదేశించారు. అజామాబాద్ లో త్రాగునీరు సప్లై సమయానికి సరిగా లేదని ఫిర్యాదులు వస్తున్నందున, ప్రతి రోజూ ఒకే సమయానికి త్రాగునీరు అందించాలని కార్యనిర్వాహక ఇంజనీరు(వాటర్ సప్లై) వారిని ఆదేశించారు. 66వార్డులో రోడ్లు, గెడ్డలు, కాలువలు, కల్వర్టులు మరమ్మతుల అంచనాలు తయారు చేయాలని, గెడ్డలు ఆక్రమణకు గురవుతున్నాయని పరిశీలించి ఆక్రమణలు తొలగిం చాలని అధికారులను ఆదేశించారు. కాలువలులో చెత్త పేరుకుపోయాయని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సాయంత్రంలోగా వాటిని శుభ్రం చేయాలని ఆదేశించారు. పందుల సంచారం అధికంగా ఉందని, వెంటనే పోలీసులు వారి సహాయంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పందులను కాల్చి చంపాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్, ప్రజలు వార్డులోని పలు సమస్యలను మేయర్, కమిషనర్ కు వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు.

కార్పొరేటర్ చెప్పిన పనులను వార్డు అభివృద్ధి పథకంలో చేర్చి, ప్రాధాన్యత ప్రకారం వాటిని పూర్తి చేయాలనే కార్యనిర్వాహక ఇంజనీర్(వర్క్స్)ను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆరవ జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎసిపి రమణ మూర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు (మెకానికల్) చిరంజీవి, కార్యనిర్వాహక ఇంజనీరు(వర్క్స్) ప్రసాద బాబు, కార్యనిర్వాహక ఇంజనీరు(వాటర్ సప్లై) మురళీ కృష్ణ, సహాయక ఇంజినీర్లు, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుల క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ




మాధవధార : ఈనెల 27,28,29,30 తేదీ మరియు అక్టోబర్ మాసం 1 వ తేదీలలో విశాఖపట్నం సిటీ వేపగుంట దరి చీమలాపల్లి గ్రామంలో జరుగనున్న కళాకారుల క్రికెట్ టోర్నీ కి సంబంధించిన పోస్టర్ వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి అమృతహస్తాల మీద విడుదల చేయబడినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ పాల్గొని కళాకారుల విజయంలో అందరూ భాగస్వాములు కావాలని విశాఖ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల కల్పవల్లి తో పాటు కళాకారుల సంఘ ప్రతినిధులు జనార్దన్, శివజ్యోతి, రవి,బాలు, భాస్కర్,జె.ఎం.ఆర్ నెహ్రూ పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఘనంగా ముగిసిన హిందీ భాషా దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం : హిందీ భాషా దినోత్సవ ముగింపు వేడుకలను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోర్ట్ చైర్మన్ కె రామమోహనరావు, ఐఏఎస్ వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా గత 15 రోజులుగా పోర్టు లోని అధికారులు, ఉద్యోగులకు హిందీ వ్యాసరచన, హిందీ సూక్తులతో పాటు 7 విభాగాలలో పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు పోర్ట్ చైర్మన్ రామమోహనరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోర్ట్ హిందీ అధికారిణి సూర్య కళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్ దుబే, సీవీఓ ప్రదీప్ కుమార్, విభాగాధిపతులు, ఉద్యోగులు పరిమిత సంఖ్యలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com